



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 16-6-2025 పేజీలు: 14


## ముఖ్యమంత్రి పర్యటనకు
# ట్రయల్ రన్



**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం విశాఖ పర్యటన సంధర్భంగా ముందస్తు భద్రతా వాహన శ్రేణి ట్రయల్ రన్ ఆదివారం నిర్వహించారు. విశాఖపట్నం విమానాశ్రయం నుండి ముఖ్యమంత్రి పర్యటించే నోవాటెల్ హెూటల్, ఆర్.కె.బీచ్, ఎ.యు. ఇంజనీరింగు కాలేజీ గ్రౌండ్స్, పి.ఎం.పాలెం ప్రదేశాల మీదుగా భద్రతా వాహన శ్రేణి ని ట్రయల్ రన్ నిర్వహించారు. సిటీ పోలీసు కమీషనరు శంఖబ్రత బాగ్చీ, జాయింటు కలక్టరు మయూర్ అశోక్, డి.సి.పి. లు అజిత, మేరీ ప్రశాంతి, ఆర్.డి.ఒ. శ్రీలేఖ విమానాశ్రయంలో వివిధ శాఖల అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.



## రక్తమోడుతున్న
# రహదారులు

- ప్రాణాలు తీసేస్తున్న రోడ్డు ప్రమాదాలు..
- గడిచిన 24 గంటల్లో పదుల సంఖ్యలో మృత్యువాత!
- విశాఖ ట్రాఫిక్ పోలీసుల విధులు అట్టర్ ప్లాప్..!
- ప్రమాదాలు జరుగుతున్న బాధ్యత వహించని కమీషనరేట్ అధికారులు !!
- తక్కువ సిబ్బంది.. దానికి తోడు , చలానాలపై దృష్టి పెట్టిన పోలీసులు
- విశాఖ పోలీసులు పై కూటమి సర్కార్ చోద్యం
- పోలీసుల తీరుపై ప్రజల ఆగ్రహం
- రోడ్డు ప్రమాదాల పై పోలీసు కమిషనర్ మౌనం!!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఇంటి నుంచి రోడ్డు మీదికెళ్లాలంటే భయం. బయటకు వెళ్లిన వారు క్షేమంగా తిరిగి ఇంటికి వస్తారన్న నమ్మకం లేదు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకెళ్లాలంటే టెన్షన్..పుణ్యక్షేత్రాలనూ దర్శించుకుని వద్దామనుకుంటే ఏమవుతుందోనన్న భయం. పాఠశాలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేంతవరకు తల్లిదండ్రులలో ఆందోళన. కొత్తగా వాహనం నడపడం నేర్చుకోవాలంటే హడలే. (తరువాయి 2వ పేజీలో)

## 21న ప్రధాని మోడీ పర్యటన ఖరారు..

వివరాలు మెయిన్‌లో

# వర్షం రాకపోతే బీచ్ రోడ్డులోనే 'యోగా'

- వర్షం పడితే ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో ప్రధాన వేడుక
- అధికారులకు దిశానిర్దేశం చేసిన వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకులకు కాళీమాత ఆలయం నుంచి పార్కు హెూటల్ వరకు ఉండే రెండు కిలో మీటర్ల మేర ప్రాంతం ప్రధాన వేదిక కానుందని, ఒక వేళ వర్షం పడినట్లయితే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధాన కార్యక్రమం కొనసాగుతుందని, అధికారులు అందుకు సంసిద్ధంగా ఉండి పక్కా ఏర్పాట్లు చేయాలని ప్రధాన వేదిక ఇన్చార్చి అధికారి, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ప్రధాన వేదిక వద్ద ప్రజలతో కలిసి కింది భాగంలోనే దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు యోగాసనాలు వేస్తారని తెలిపారు. ప్రధాన వేదిక వద్ద జరిగే ఏర్పాట్లపై ఆయా కంపార్ట్మెంట్ ఇన్చార్జి అధికారులు, ఇతర అధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం వీఎంఆర్డీఏ 9వ ఫ్లోర్ లో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తాగునీరు, ఆహారం, టీ షర్టులు, యోగా మ్యాట్ల పంపిణీ, క్యూఆర్ కోడ్ ద్వారా లెక్కింపు, వైద్య



సదుపాయాల కల్పన, రూట్ మ్యాపులు, వాలంటీర్ల సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ కమిషనర్ మాట్లాడుతూ బీచ్ రోడ్లో రెండు కిలో మీటర్లు సాగే కార్యక్రమంలో 12 కంపార్ట్మెంట్లు ఉంటాయని, ప్రతి కంపార్మంట్లో వెయ్యి మంది చొప్పున ఉంటారని, బీచ్ రోడ్లో వేసే అదనపు కంపార్ట్‌ంట్లతో కలిసి 15వేల పైచిలుకు ప్రజలు భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. కంపార్ట్మెంట్ ఇన్చార్జులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించాలని, కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రధాన వేదిక తర్వాత సీ1 కంపార్ట్మెంట్ ప్రారంభమవుతుందని, పార్కు హెూటల్ వరకు మొత్తం (తరువాయి 2వ పేజీలో)

## నేటి జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం రద్దు




**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటన సందర్భంగా.., మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం లో సోమవారం నిర్వహించవలసిన జీవీఎంసీ స్టాండిరగ్ కమిటీ సమావేశాన్ని రద్దు చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ను నిర్వహించబోయే తేదిని త్వరలో తెలియజేస్తామని వెల్లడించారు.

## రైళ్లలో ఎలాంటి లోపం ఉన్నా
# సరి చేయండి

- భద్రతా ప్రమాణాలు పెంచాల్సిందే
- రైల్వే ఉద్యోగులను అలెర్ట్ చేసిన డీఆర్ఎం బోహ్రా



**విశాఖపట్నం, జూన్ 15, మేజర్ న్యూస్ :** రైళ్లలో ఎలాంటి లోపాలు ఎదురైనా వాటిని వెంటనే సరి చేయాలని వాల్తేరు డీఆర్ఎం లలిత్ బోహ్రా ఆదేశించారు. ఏ మాత్రం అలక్ష్యం చేసినా పరిస్థితులు చేజారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆదివారం సింహాచలం నార్త్‌లోని క్రూ లాబీలో భద్రతా సదస్సు జరిగింది. డిఆర్ఎం లలిత్ బోహ్రా అధ్యక్షత వహించిన ఈ సెమినార్‌ను సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ శివ నరేష్ పర్వతం, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎం. కె. సాహూ, ఆపరేషన్స్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ అదారి తదితరులు హాజరై రోజువారీ రైల్వే కార్యకలాపాల్లో భద్రతా ప్రమాణాల పెంపుదలకు ప్రాధాన్యతనిస్తూనే సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నదీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డీఆర్ఎం బోహ్రా మాట్లాడుతూ భద్రత అత్యంత ప్రాధాన్యతగా ఉందని, విధుల్లో ఎలాంటి ఇబ్బందులొచ్చినా ఎప్పుడూ రాజీ పడకూడదని నొక్కి చెప్పారు. అక్రమాలు, సత్వరమార్గాలు మరియు అసురక్షిత పద్ధతులను ఖచ్చితంగా నివారించాలని (తరువాయి 2వ పేజీలో)

# రక్తమోడుతున్న రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

నల్లని రోడ్డు ఎర్రగా మారుతోంది. ఎదురుగా వస్తున్న వాహనాలు దెయ్యాల్లా కనిపిస్తున్నాయి. వయస్సు తేడా లేకుండా చావు డప్పులు మోగిస్తున్నాయి. విశాఖలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను చూస్తుంటే నగర వాసులు బెంబేలెత్తిపోతున్నారు.ప్రతీ ఏడాది విశాఖలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ట్రాఫిక్ పోలీసుల అలసత్వం కారణంగా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విశాఖ నగర వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా గాజువాక,హార్బర్, నార్త్ సబ్ డివిజన్ ప్రాంత పరిధిలోని జరగడం విశేషం.ఈ ప్రాంతంలో రోజు ఒక ప్రమాదం జరుగుతూ ఉండటం సర్వసాధారణంగా మారింది. ప్రమాదాలపై పోలీసుల వ్యవహార తీరు వల్లే ఇలా జరుగుతున్నాయని వాహనచోదకులు ఆరోపిస్తూ ఉండగా మరోపక్క వాహనదారులు మితిమీరిన వేగంతో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వెళ్తుండటం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు అంటున్నారు. ఒకరిమీద ఒకరు తప్పులు వేసుకుంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదేమైనా ఈ ప్రమాదాల వలన నిండు ప్రాణాలు పోతూ ఉండటం చాలా కుటుంబాల్లో విషాదాన్ని నింపుతూ ఉంది.పూర్తిగా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ పై దృష్టి పెట్టడం లేదని నేరుగా ప్రజలే చూస్తున్నారు.నిత్యం చాలనల పేరుతో రోడ్ల నుంచొని వసూళ్లు ఉద్యోగం తప్ప ట్రాఫిక్ నివారణ,రోడ్డు ప్రమాదాల పై విధులు నిర్వహించడం మనేసరనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇంత జరుగుతున్న కమిషనరేట్ పెద్దలు చర్యలు చేపట్టకుండా నిద్ర వవ్యస్థలో ఉండడం తో రాష్ట్ర కూటమి సర్కార్ పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఈ ప్రమాదాల పై సీపీ మౌనం గా ఉండుపోవడం తో పరిష్కరం దొరక్క వాహనదారులు ఆందోళ చెందుతున్నారు!


**గడిచిన 24 గంటల్లో పదుల సంఖ్యలో మృత్యువాత..!**

హార్బర్, మల్కాపురం పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం, ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృత్యువాత పడ్డారు!!ఈ రెండు ప్రమాదాల్లో భార్య భర్తలు చనిపోవడం తో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.శనివారం జరిగిన రోడ్డు ఘోర ప్రమాదంలో ఇద్దరు స్కూటీ పై వెళ్తున్న భార్య భర్తలు అక్కడక్కడే మృతి చెందారు.మృతులు ఇద్దరు నేవీ ఆర్మీ లో వైద్యులు గా పని చేస్తున్నారు.అతివేగంగా వచ్చిన లారీ వారి మృత్య కు కారణమైనట్లు తెలుస్తోంది.

**రక్తమోడుతున్న రహదారులు..**

విశాఖలో రోజూ ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇద్దరు,ముగ్గురు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. అయినా వాహనదారులు, ప్రయాణికుల్లో మార్పురావడం లేదు. విశాలమైన రహదారులు.. అతివేగంగా దూసుకెళ్లే వాహనాలు.. త్వరగా గమ్యస్థానం చేరుకోవాలన్న ఆతృత... ముందు వెళ్తున్న వాహనాన్ని అధిగమించాలనే ప్రయత్నం తదితర కారణాలతో రహదారులు రక్తసిక్తిమవుతున్నాయి.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే గంటా



**పద్మనాభం, జూన్ 15, మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని అందించడం ద్వారా రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలబడుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ నెలలో రెండు ప్రధానమైన సూపర్ సిక్స్ హామీలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నామని తెలిపారు. పద్మనాభంలో ఆదివారం వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ఏరువాక కార్యక్రమంలో పూజలు చేసి నాగలితో అరక దున్నారు. రూ. 32 లక్షలతో నిర్మించిన పద్మనాభం మండల సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు రాయితీపై విత్తనాలు అందజేసే సమావేశంలో మాట్లాడారు. భీమిలి నియోజకవర్గంలో 14,731 మంది అర్హులైన రైతులకు రూ.20 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద చెల్లించనున్నట్టు వెల్లడించారు. తాను కూడా సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చానని, విత్తనం నాటిన దగ్గర్నుంచి పంట చేతికి వచ్చే వరకు రైతు అనుభవించే కష్టం, నష్టం తనకు బాగా తెలుసునన్నారు. అన్నం పెట్టే రైతన్నకు ఎంత చేసినా తక్కువేనని చెబుతూ.. ఈ ఏడాది ప్రకృతి కరుణించి అంచనాలకు మించి పంటలు రైతన్నల చేతికి అందాలని ఆకాంక్షించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లోని ఇనాం గ్రామాల్లోని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున తల్లికి వందనం కింద అకౌంట్ లో వేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా ఒకరికే పథకాన్ని అందించారని విమర్శించారు. వ్యవసాయ శాఖ ఏడీ విజయ్ ప్రసాద్, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరరావు, గాడు వెంకటప్పడు, తాట్రాజు అప్పారావు, శాఖారి శ్రీనివాస్, మొకర అప్పలనాయుడు, భవాని, కంటుబోతు లక్ష్మీ, పద్మనాభం ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ టి.పాప తదితరులు పాల్గొన్నారు. పద్మనాభం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. సాధ్యమైనంత త్వరగా పార్టీ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయాలని మండల నాయకులకు సూచించారు. భవన నిర్మాణ డిజైన్లు సిద్ధం చేయాలన్నారు. జీవీఎంసీ 15 వ వార్డులో లక్ష్మీ నరసింహా నగర్, బల్లంకి ప్రాంతాల్లో రూ.1.15 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రిటైనింగ్ వాల్, మంచినీటి సరఫరా పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, కూటమి నాయకులు ఎడ్ల కళావతి, మళ్ల రవి, నరసింగరావు, బోని సూరిబాబు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీ, కలెక్టరేట్లలో పీజీఆర్ఎస్ రద్దు

**విశాఖపట్నం,జూన్ 15, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నంలో ఈ నెల 21న జరగనున్న "అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025" ను పురస్కరించుకుని సంబంధిత కార్యక్రమాల ఏర్పాట్లు, సమీక్షల కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్ ) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జీవీఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 16న జిల్లాకు పర్యటన చేయనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉందన్నారు. ఈ కారణంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార సమావేశ కార్యక్రమమను తాత్కాలికంగా రద్దు చేయనున్నట్టు వెల్లడిరచారు. అలాగే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ నందు , జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించవలసిన "ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమం ను రద్దు చేసినట్టు వెల్లడించారు.

## సీఎం సమావేశ ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే గంటా



**మధురవాడ, జూన్ 15, మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొనే పార్టీ కార్యకర్తల సమావేశ ఏర్పాట్లను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం పర్యవేక్షించారు. పి.ఎం.పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ లో సోమవారం మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు పాల్గొనున్న విషయం విదితమే. సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి సభా వేదిక.. సభా ప్రాంగణం.. పార్కింగ్.. తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. సీఎంకు ఘనంగా స్వాగతం చెప్పడానికి కార్యకర్తలు, నాయకులు రావాలని గంటా సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, ఏసీపీ అప్పలరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, టీడీపీ నాయకులు పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, లొడగల రామ్మోహన్, గరే గుర్నాథ్, అచ్యుతరావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల జానకిరామ్, మహంతి శివాజి తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## వర్షం రాకపోతే బీచ్ రోడ్డులోనే 'యోగా'



12 కంపార్ట్మెంట్లు ఉంటాయని, సీ6 వరకు ఉండే కంపార్ట్మెంట్లలో 9వేల మంది ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డు సిబ్బందితో పాటు, ఇంటర్నేషనల్ యోగా స్టూడెంట్స్, యోగా అసోసియేషన్ సభ్యులు, వివిధ స్థాయిల్లో యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు పాల్గొంటారని స్పష్టం చేశారు. అలాగే సీ7 కంపార్ట్మెంటు నుంచి సీ12 వరకు గల కంపార్ట్మెంట్లలో సమీపంలోని నివాసితులు భాగస్వామ్యం అవుతారన్నారు. ప్రతి కంపార్ట్మెంట్కు గజిటెడ్ ర్యాంకు అధికారి ఇన్ఛార్జిగా వ్యవహరిస్తారని, బృందంలో తాగునీటి, శానిటేషన్, ఆహారం, వైద్య సిబ్బందితో పాటు, పోలీసులు, ఒక్కో కంపార్మెంట్లో 10 మంది వాలంటీర్లు ఉంటారని, వారి సేవలను సంపూర్ణంగా వినియోగించుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని చెప్పారు. ముందుగానే మ్యాటీలు వేసేయాలని ఊడిపోకుండా వాటికి స్టిక్కర్ అంటించాలన్నారు. అవసరమైన మేరకు తాగునీరు, ఆహారం ప్యాకెట్లు ఉంచుకోవాలని, కార్యక్రమం ముగిసిన తర్వాత మాత్రమే ఆహారం అందించాలని సూచించారు. ప్రజలు కంపార్ట్మెంట్లోకి చేరుకున్న తర్వాత టీషర్టు, క్యూఆర్ కోడ్ అందజేయాలని, సాంకతిక సాయంతో గిన్నీస్ బుక్ వాళ్లు లెక్కింపు ప్రక్రియ చేపడతారని తెలిపారు. ప్రతి రెండు లేదా మూడు కంపార్ట్మెంట్లకు అనుబంధంగా 20 బెడ్లతో కూడిన వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రధాన వేదిక వద్ద పాల్గొనే వారి అవసరాలకు తగిన విధంగా 1400 టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని, వాటి నిర్వహణ సరిగ్గా చూసుకోవాలని ఆదేశించారు. ఒక వేళ వర్షం వస్తే ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో యోగా వేడుకలు జరిగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయని, అక్కడ 25వేల మంది భాగస్వామ్యం అవుతారని, అక్కడ కూడా ఆయా ఇన్ఛార్జులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రీన్ రూమ్ ఇన్ఛార్జులు అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగర తీరంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. మెయిన్ వెన్యూ, రిసెప్షన్ సెంటర్లు, కంట్రోల్ రూమ్ల వద్ద ఎస్పీజీ అధికారుల ఆదేశాల మేరకు అందరూ వ్యవహరించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు.

**వీఎంఆర్డీఏ నుంచి ఏపీఐఐసీ మైదానానికి, అక్కడ నుంచి కంపార్ట్మెంట్లకు వీఐపీలు...**

కాళీమాత ఆలయం నుంచి పార్కు హొటల్ వరకు రెండు కిలోమీటర్ల మేర జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే వీఐపీలు వారి వాహనాల్లో వీఎంఆర్డీఏ డెక్, ఏయూ ఫుట్ బాల్ మైదానంలోని పార్కింగు ప్రాంతాలకు చేరుకుంటారని, వారిని అక్కడ నుంచి ప్రత్యేక వాహనాల ద్వారా ఏపీఐఐసీ మైదానానికి తీసుకెళ్లాలని, అక్కడ నుంచి ఆయా కంపార్ట్మెంట్లకు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీఐపీలంతా వీఎంఆర్డీఏకు 4.30 గంటలకు చేరుకుంటారని, వారిని 5.40 గంటల లోపు కంపార్ట్మెంట్లకు చేర్చాలని అధికారులకు నిర్దేశించారు. కార్యక్రమ నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయం వ్యవహరించి విజయవంతం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. సమావేశంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కంపార్ట్మెంట్ల ఇన్ఛార్జి అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## రైళ్లలో ఎలాంటి లోపం ఉన్నా సరి చేయండి...!

, రైల్వే సిబ్బందిని కోరారు. ఏద్కైనా లోపాలు లేదా సమస్యాత్మక పరిస్థితులు ఎదురైతే, తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఉపదేశించారు. సందర్భాలను త్వరితంగా తమకనుకూలంగా మలచుకోవాలని, తగిన చర్య కోసం ఉన్నతాధికారులకు నివేదించాలని అధికారులను ఆదేశించారు. లెవల్ క్రాసింగ్ గేట్లు, వంతెనలు, వంపులు, సొరంగాలు, సిగ్నలింగ్ వ్యవస్థలు, ఇతర కీలకమైన మౌలిక సదుపాయాల నిర్వహణ వంటి ముఖ్యమైన అంశాలను చర్చించారు. అవసరమైన భద్రతా జాగ్రత్తలు, విపత్తు నిర్వహణ ప్రోటోకాల్‌లు, ఇటీవలి భద్రతా చొరవలను హైలైట్ చేస్తూ భద్రతా విభాగం నుండి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రదర్శించారు. వాల్టెయిర్ డివిజన్ లోకో ఇన్‌స్పెక్టర్లు అందరూ ఈ సెమినార్‌లో పాల్గొన్నారు.




## అధికార దుర్వినియోగం సామాజిక న్యాయానికి అడ్డుగోడ

### సహేతుకమైన ప్రశ్నలతో మార్పు సాధ్యం

### కాండ్రేగుల వెంకటరమణ స్పష్టీకరణ



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 15, మేజర్‌న్యూస్:** బాధ్యత, విషయ పరిజ్ఞానంతో సరైన ప్రశ్నలు సంధిస్తే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అధికార దుర్వినియోగం తగ్గుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు, ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల రాష్ట్ర అవార్డుగ్రహీత కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. గ్రీన్ క్లబ్ 11వ వార్షికోత్సవం సందర్భంగా 'సామాజిక సమస్యలు-పరిష్కార మార్గాలు, ఆన్‌లైన్ వేదికలు' అంశంపై శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆదివారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ సేవలు అమలులో తీవ్ర జాప్యం, అవినీతి, అధికార దుర్వినియోగం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్యం, విషయ పరిజ్ఞానం అవసరమని, ప్రభుత్వ శాఖల సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. పౌరుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వ సిటిజన్ చార్టర్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి శాఖ నిర్ధేశిత గడువులో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఏ సేవ ఎంత కాలంలో జరగాలి అని చార్టర్లలో స్పష్టత ఉందన్నారు. అధికార దుర్వినియోగం సామాజిక న్యాయానికి అడ్డుగోడగా నిలుస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరమన్నారు. గ్రామీణ ప్రజలు డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కాండ్రేగుల వెంకటరమణ హితవు పలికారు. అధికారులను ఎదుర్కొనగల ధైర్యం, చట్టాలపై అవగాహన కలిగి ప్రజలు ఉండాలని పిలుపునిచ్చారు. న్యాయపరమైన చర్యలు కంటే ముందు సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్ ఫిర్యాదు మాధ్యమాలను ఉపయోగించుకోవాలన్నారు. సామూహిక చైతన్యంతో సామాజిక సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని, తుపాకీతో కాలిస్తే చావడం లేదా చంపడం మాత్రమే జరుగుతుందని, ఒక ప్రశ్న కోట్లాది మందిని ఆలోచింపజేస్తుందని కాండ్రేగుల వెంకటరమణ స్పష్టం చేశారు. ఆర్టీఐ, వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలు, రాష్ట్ర స్థాయిలో పీజీఆర్ఎస్ (మీ కోసం), కేంద్ర స్థాయిలో సీపీగ్రామ్స్ ద్వారా పౌరులు తమ సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కారం పొందు విధానం, అధికారులు తమ అధికారాలను దుర్వినియోగం చేసినపుడు తీసుకోవలసిన చర్యలు, ఫిర్యాదు ప్రక్రియలపై అవగాహన, ప్రతి ప్రభుత్వ శాఖ ప్రజలకు అందించాల్సిన సేవలు, కాల పరిమితులు, బాధ్యతలకు సంబంధించిన సిటిజన్ చార్టర్లు, వివిధ సమస్యల పరిష్కారం కోసం సేవలందిస్తున్న ఆన్‌లైన్ వేదికలు, ఫిర్యాదులను మొబైల్, కంప్యూటర్ ద్వారా ఎలా నమోదు చేయాలో, ఏ వేదికలు ఉపయోగించాలో, ప్రయోజనాలు, ప్రాముఖ్యతలను కాండ్రేగుల వెంకటరమణ సమగ్రంగా వివరించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ వేదికల్లో ప్రజలు సమస్యలు ప్రజెంట్ చేయడంపై చర్చించారు. మిస్‌డ్ కాల్, వాట్సాప్ సేవల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని కాండ్రేగుల వెంకటరమణ చెప్పారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రోగ్రాం కో%-%ఆర్డినేటర్ కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), క్లబ్ ప్రతినిధులు పెంటకోట ఉమా మహేశ్వరరావు, బీరా వినోద్‌కుమార్, రావూరి అనిత, నైశెట్టి సత్తిబాబు, యల్లపు సూరిఅప్పారావు, మాణిక్యం ఆనంద్, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రేషన్ డీలర్లు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం కాండ్రేగుల వెంకటరమణను గ్రీన్ క్లబ్ ఘనంగా సత్కరించింది.

# రాష్ట్రంలోనే మొదటిసారిగా అనకాపల్లిలో పల్లె పిలుస్తోంది రా..!









**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే మొదటిసారిగా అనకాపల్లి నియోజకవర్గంలో పల్లె పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా రెండు రోజులు పాటు గ్రామంలో బస చేసి ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు వంటి వాటిని అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. అనకాపల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలోని ప్రజా సమస్యలు తీర్చే దిశగా మొట్టమొదటిసారి పల్లె పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొణతాల రెండు రోజుల పాటు కసింకోట మండలం సోమవారం గ్రామంలో అధికారులతో కలిసి రాత్రి బస చేసి గ్రామంలో అమలు జరుగుతున్న సంక్షేమ, పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపి ప్రజలతో మమేకమై ప్రభుత్వ పనితీరును వారి నుండే తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ స్థానిక సమస్యలు తీర్చుడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి తమ అధినేత పవన్ కళ్యాణ్ ల పిలుపు మేరకు పల్లె పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో రెండు రోజులు తన నియోజకవర్గంలో గల గ్రామంలో బస చేసి అక్కడ ఏ రకమైన అభివృద్ధి పనులు చేయడం ద్వారా గ్రామాన్ని ప్రగతి పదములోకి తీసుకురావడానికి కృషి చేయడానికి అవసరమైన వివరాలను స్వయంగా తానే పరిశీలించి వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. గ్రామంలో అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు ,ప్రభుత్వ పథకాల మంజూరు వంటి వాటిని తానే స్వయంగా పరిశీలించి అమలు జరిగే విధంగా చూస్తానని అన్నారు. రాష్ట్రంలో అనకాపల్లి నియోజకవర్గమును ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని వీటిని ఇప్పటి నుండి అమలు పరచి ఐదు సంవత్సరాల కాలంలో భారీ ఎత్తున అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే తమ ధ్యేయమని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో గల గ్రామాలలో సమస్యల పరిష్కారానికి మొదట ప్రాధాన్యత ఇచ్చి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లు ,పాఠశాలలు ,సచివాలయాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ సిబ్బందిని సిద్ధం చేశామని అన్నారు. తన నియోజకవర్గంలో రైతన్నలకు మెరుగైన మేలు రకం విత్తనాలు ,ఎరువులు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు .అలాగే నియోజకవర్గంలో శారద నది పై గ్రోయన్ల రిపేర్లు వంటివి నిర్వహించి రైతుల పంటలకు నీరు అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు .అనకాపల్లి నియోజకవర్గంలో విద్యుత్ సంస్థలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఇప్పటికే అనేక రకాలైన చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ సబ్సిడీతో ఏర్పాటు చేయనున్న సోలార్ యూనిట్లను విరివిగా గ్రామాల్లో ప్రజలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ సిబ్బందితో కలిపి గ్రామాల్లో ప్రజలను కోరుతానని అన్నారు. తన నియోజకవర్గంలో అధికారులు ,ఉద్యోగులు ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమే తమ విధులు నిర్వహించే విధంగా చూస్తానని పనుల విషయంలో ఎటువంటి అవినీతి జరగకుండా తగిన చర్యలు తీసుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే తన విధి అని అన్నారు .అనకాపల్లి పట్టణంలో గల కార్యాలయంలో 24 గంటలు ప్రజలకు తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనకాపల్లి జిల్లా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ఇప్పటికే అనేక రకాల సౌకర్యాలు కల్పించామని అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది పై చర్యలు తీసుకున్నామని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో వివిధ ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా పూర్తిస్థాయిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు .అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తేనే అవి ముందుకు కొనసాగుతాయని వీటి విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అధికారులకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నానని అన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్‌ను కలిసిన మండల టిడిపి నాయకులు



**దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** నూతనంగా డీసీఎంఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోట్ని బాలాజీ కి దేవరాపల్లి మండల టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రమాణ స్వీకార మహెూత్సవం కార్యక్రమానికి దేవరాపల్లి మండల టిడిపి నాయకులు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, పార్టీ మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ,చల్లా తాతయ్యలు, పెంటకోట అప్పలనాయుడు, కడిమి నాగేశ్వరరావు కలిసి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం నాయకులు బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఐ స్వామినాయుడు ఆదేశాల మేరకు మోటారు వాహనాల తనిఖీ



**కశింకోట, జూన్ 15, మేజర్‌న్యూస్:** కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు ఆదేశాల మేరకు కశింకోట మండలంలోని బయ్యవరం జంక్షన్ వద్ద కశింకోట ఎస్సై ఎం మనోజ్ కుమార్ తన సిబ్బందితో మోటార్ వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. హెల్మెట్ ధారణ చేయకపోవడం, సీట్ బెల్ట్ లేనందుకు సంబంధించి రూల్‌ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోబడ్డాయనీ తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 15 చలాన్లు ప్రతి ఒక్కరికి రూ.1000 చొప్పున జరిమానా విధించామని తెలిపారు.

# సంక్షేమ పథకాల క్యాలెండర్ ప్రకటించాలి



**నెల్లిమర్ల, జూన్ 15, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు క్యాలెండర్ ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు కోరారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. బీసీ మహిళలకు 50 ఏళ్లకే పింఛను హామీని నెరవేర్చలేదన్నారు. అలాగే దీపం-2 పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. తల్లికి వందనం పథకానికి రూ.12వేలు నెల ఆదాయం పొందుతున్న చిరుద్యోగులు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు.

# కుమిలి ద్వాదశ దేవాలయంలో ప్రత్యేక యోగ



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి ఆధ్యాత్మిక క్షేత్రమైన దోస దేవాలయ ప్రయాంగణంలో సూర్యనారాయణమూర్తి సన్నిధిలో ప్రత్యేక యోగా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఉదయభానుడి లేలేత కిరణాల సమయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించగా ఆధ్యాత్మిక భక్తులు హాజరై వివిధ భంగిమలతో కూడిన ఆసనాలు వేసి తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి,జూన్ 15, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం లో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సుమారు రూ10 లక్షల ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే బేబినాయన కృషి చేసారు. సీఎం సహాయనిధి చెక్కులను గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో బొబ్బిలి మండలం గొర్లి సీతారాంపురం గ్రామానికి చెందిన ( గొర్లి వెంకటరమణ కి రూ2,70,000 అందుకున్నారు.బాడంగి మండలం, తెంటువలస గ్రామానికి చెందిన గౌదబ రాజారమేష్ కి రూ1,69,837,తెర్లాం మండలం, సుందరాడ గ్రామానికి చెందిన శ్రీ ముత్త సత్యం కి లిరూ1,00,000 లు, రామభద్రపురం మండలం, కొట్టక్కి గ్రామానికి చెందిన శ్రీ కొట్టక్కి లక్ష్మీ పట్నాయక్ కి రూ67,983 చెక్కులను అందుకున్నారు. అలాగే బొబ్బిలి పట్టణం, గొల్లపల్లికి చెందిన పైల సీతారాం కి రూ55,000 లు,బొబ్బిలి పట్టణం, 15 వ వార్డుకి చెందిన శ్రీమతి రాంబర్కి ప్రసన్న కి రూ. 45,541, బాడంగి మండలం, కోడూరు గ్రామానికి చెందిన కొల్లు రమణమ్మకి రూ.45,707,బొబ్బిలి మండల, కోమటిపల్లి గ్రామానికి చెందిన ఆవాల రమణమ్మ కి రూ.40,000,బొబ్బిలి పట్టణానికి చెందిన ( చెలికాని రాధ కి రూ36,327, రామభద్రపురం మండలం, సిప్తి సీతారాంపురం గ్రామానికి చెందినబొత్స రామసాయి కి రూ. 35,000- రామభద్రపురం మండలం, పాత రేగ గ్రామానికి చెందిన శ్రీ వైకుంఠం వేంకట నాయుడు కి రూ 35,000, బాడంగి మండలం, పి.వెంకంపేట గ్రామానికి చెందిన మూడడ్ల పైడితల్లి కి రూ28,000,బొబ్బిలి మండలం, కలవరాయి గ్రామానికి చెందిన కోరాడ గణేష్ కి రూ.25,000 చెక్కులు ను ఎమ్మెల్యే బేబినాయన ద్వారా అందుకున్నారు. అనంతరం బొబ్బిలి మండలం, అలజంగి గ్రామానికి చెందిన శ్రీ రెడ్డి కాములు కి రూ 23,920 అందజేశారు.




# లారీని ఢీ కొట్టిన ఆటో.. డ్రైవర్ మృతి



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్ న్యూస్:** మండలంలోని పోలీస్ స్టేషన్‌కు సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కిలిగుపేట గ్రామానికి చెందిన జీరో కనక రెడ్డి దుర్మరణం చెందాడు. స్వగ్రామం తెలుగు పేట నుంచి ఆటోలో కూరగాయలను చోడమగ్రహారం తీసుకు వెళ్ళేందుకు బయలుదేరిన కనకారెడ్డి కూరగాయలను దించి తిరిగి ప్రయాణంలో వస్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గొల్లపేట జాతీయ రహదారి సర్వీస్ రోడ్ లో ఉన్న ఆగి ఉన్న లారీని ఆటో బలంగా ఢీకొట్టడంతో డ్రైవర్ కనకా రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. జాతీయ రహదారి సర్వీస్ రహదారులలో లారీలను పలువురు వాహనదారులు భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయనగరం రూరల్ మండల పరిశీలకులుగా సోంబాబు



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్ న్యూస్:** విజయనగరం రూరల్ మండలం పరిశీలికలుగా పూసపాటిరేగ మండలం తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ సామంతుల సోంబాబు ఎన్నిక కావడంతో పార్టీ బూత్ లకు సంబంధించిన వ్యవహారాలను ఎమ్మెల్యే అతిథి గజపతి ఆదివారం అప్పగించారు. పార్టీ ప్రధాన కార్యాలయం అశోక్ బంగ్లాలో ఎమ్మెల్యే అతిథి గజపతిని కలిసిన సోంబాబు తనక అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి శక్తివంతుచ్చన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా సోంబాబు పేర్కొన్నారు. గ్రామ కమిటీలతో పాటు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నీట్‌లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన కార్తీక్



**బొబ్బిలి, జూన్ 15: మేజర్ న్యూస్:** నీట్ పరీక్ష లో ఆల్ ఇండియా ర్యాంకు ను మరడాన కార్తీక్ సాదించారు. ఈ మేరకు నీట్ పరీక్ష లో ఆల్ ఇండియా 391 ర్యాంకు ను కార్తీక్ సాదించారు.అలాగే ఓబీసీ కేటగిరీలో 102 ర్యాంకు ను కార్తీక్ సాదించారు. అలాగే నీట్ పరీక్ష లో 720 మార్కులు కు గాను 622 మార్కులు ను కార్తీక్ సాదించారు.ఈ మేరకు 99.981 పర్సంటేజ్ సాదించారు. కార్తీక్ ఇంటర్ విజయవాడ గోషాలిట్ మెడికల్ అకాడమీ లో చదవడం జరిగింది. అలాగే 1 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు బొబ్బిలి రవీంద్రభారతిలో కార్తీక్ చదవడం జరిగింది. పదవతరగతి లో 600 మార్కుల కు గాను 588 మార్కులు సాదించారు. కార్తీక్ స్వగ్రామం బొబ్బిలి మండలం చింతాడ గ్రామంలో జన్మించారు.

# ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే ఊరుకునేది లేదు

## విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులు



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్ న్యూస్:** పంచాయతీ అభివృద్ధికి తాము ఏమాత్రం అడ్డంకి కాదని, ప్రభుత్వ ఆస్తులను విధ్వంసం చేస్తేనే చూస్తూ ఊరుకునేది లేదని తెదేపా నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. మండలంలోని కొవ్వాడ గ్రామంలో సామంతుల శోభన్ బాబు స్వగృహంలో విలేకరుల సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో పేద నాయకులు సామంతుల సోంబాబు, చందక హరిబాబు స్థానిక కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ స్థానిక సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు తన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం పూటకో పార్టీని మారుస్తూ పప్పం గడుపుకుంటున్నారంటూ ఘాటుగా విమర్శించారు. పూర్వం నుంచి ఉన్న స్మశాన వాటిక లో నిర్మించిన పార్థివదేహాల కాల్చే భవనమును 2017లో పంచాయతీ నిధులతో నిర్మించగా అది వాస్తు, శిధిలావస్థలో ఉందని అబద్ధపు మాటలతో లే అవుట్ దారుడికి లబ్ధి చేకూర్చేందుకు లబ్ధి చేకూర్చేందుకు తొలగించడం ప్రభుత్వ ఆస్తులను విధ్వంసం చేసినట్లు అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలను తొలగించాలంటే గ్రామ సభను ఏర్పాటు చేసి వాటిని తీర్మానం చేసి అధికారులకు పంపాలని సంబంధిత అధికారులు పరిశీలించే క అది శిధిలావస్థలో ఉందో లేదో తేల్చేది సంబంధిత అధికారులేనని ఇటువంటి నిబంధనలు లేకుండా కూల్చివేయడం ప్రభుత్వాస్తులకు భంగం కలిగించినట్లేనని నాయకులు మండిపడ్డారు. చెరువులను కబ్జా చేసి కూడా లేఅవుట్లను వేసేస్తున్నారని, అందులో భాగమే రాళ్లచెరువును కబ్జా చేసి ఏడున్నర ఎకరాల్లో లేఅవుట్ వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. స్మశాన పరిసర ప్రాంతాలను మొక్కలతో సుంద్రీకరణ పనులు చేపడుతున్నామని, అక్కడ బెంచీలు కూడా ఏర్పాటు చేస్తామంటూ చెప్పడం ఆ స్థలాలను కబ్జా చేసి లేఔట్లకు లబ్ధి చేకూర్చడమే అందులో ఉన్న ఆంతర్యమని నాయకులు తమ మనోభావాలను వ్యక్తం చేశారు. క్రిమినేషన్ స్ట్రక్చర్ తొలగించడం లేఅవుట్ దారులకు లబ్ధి చేకూర్చే భాగమని ఆరోపించారు. ఇటువంటి తప్పిదాలను ప్రశ్నిస్తే ఎస్సీ ఎస్టీ కేసులంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు అంటూ ఈ సందర్భంగా సర్పంచు రఘు తీరును నాయకులు తప్పు పట్టారు. ఈ సమావేశంలో పిన్నింటి శ్రీను, మహంతి శ్రీను, పప్పల పెంట నాయుడు, చందక ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడం సిగ్గు చేటు: రవికుమార్



**బొబ్బిలి,జూన్ 15: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం గోపాల్ రాయుడుపేట పంచాయతీ బట్టివలస గ్రామస్తుల తో ఆదివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. రవికుమార్ మాట్లాడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బిడ్డల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని అధికారంలోకి రాకముందు లేనిపోని మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాలు మారుతున్న గిరిజన బిడ్డల జీవితాల్లో ఎటువంటి మార్పులు కనబడడం లేదన్నారు. కనీసం గిరిజన బిడ్డలు చదువుకోవడానికి ఒక పాఠశాల లేదంటే ఇది ప్రభుత్వాలు వైఫల్యం కాదని ప్రశ్నించారు.రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక సాలూరులో ఉంది.ఈ సమస్యను గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి గుర్తించి తక్షణమే పాఠశాల ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. గిరిజన విద్యార్థుల తలరాతన మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి శ్రావణ్ కుమార్ మరియు నాయకులు వికాస్, చరణ్ అభి,నాని ,తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలు తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు చూపాలి

### పలాస కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ యు.మాధురి



**పలాస, జూన్ 15, మేజర్‌న్యూస్:** పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు చూపాలని పలాస మండలం న్యాయ సంఘం మరియు పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి యు.మాధురి అన్నారు. ఆదివారం శ్రీ లలితా చారిటబుల్ ట్రస్ట్ కోసంగి పురంలో వయో వృద్ధులు మరియు మానసిక రోగులతో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులను,తల్లిదండ్రులను మర్యాద పూర్వకంగా చూడాలనేదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు చిన్ని కృష్ణ, సత్యసాయి సంఘం తరఫున సేవలందిస్తున్న డాక్టర్ వారధిని ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ లలితా చారిటబుల్ ట్రస్ట్ లో ఉంటున్న ఆధార్ కార్డు లేని ప్రతి సభ్యులకు తమ సంస్థ ద్వారా ఆధార్ కార్డు అందజేయడం జరుగుతుందని న్యాయమూర్తి మాధురి తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి కే ఆర్ పట్నాయక్ మాట్లాడుతూ మనలను కని పెంచి పోషించి పెద్ద వారిని చేసిన తల్లిదండ్రులను ఎప్పుడు మరవకూడదని, దురదృష్టమేమిటంటే ప్రస్తుతం అదే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మన్మధ రావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ పిండి వెంకట్రావు, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు, న్యాయవాదులు కే లోకేష్,కొమర.దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి వెన్నుపోటు పాలన పుస్తకం ఆవిష్కరణ



**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలకులు ప్రజలకు చేసిన మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, ప్రజలను నిట్ట నిలువుగా మోసగించిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడిప్పుడే ప్రజలు కూటమి ప్రభుత్వానికి గెలిపించి మోసపోయామని పశ్చాత్తాప భావనలో ఉన్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలను ఎలా మోసగించిందనేది ఈ పుస్తకంలో అక్షరం పోళ్ళు పోకుండా ఉంటుందని కృష్ణ దాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పిరియా విజయ, ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ , ఆముదాలవలస నియోజకవర్గం సమన్వయకర్త రవికుమార్ , జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి శ్రీకాంత్, డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు సుడా మాజీ చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్తా, పొందర కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు రాజాపు అప్పన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాదిలో పేకాట శిబిరం

### పదిమందిని అదుపులోకి తీసుకున్న పోలీసు

**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో చెరువుగట్టు ప్రాంతంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోని పోలీసుల బృందం ఆ ప్రాంతంలో దాడి చేసి పదిమంది పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 6890 నగదు, నాలుగు ఆండ్రాయిడ్ మొబైల్స్, 2 కీప్యాడ్ మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. మండల పరిధిలో పేకాట శిబిరాల నిర్వహణపై పోలీసులకు సమాచారం అందిస్తే దాడులు చేసి కఠిన చర్యలు చేపడతానని ఎస్సై అన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ వెల్లడి



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** నేడుప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామీణ రహదారులుకు మహర్దశ..

**టెక్కలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రూ. 24 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులుకు శంకుస్థాపన పల్లెల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛ మైన తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం గత వైసీపీ ప్రభుత్వం హామీలకే పరిమితమైందని విమర్శ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గాలికొదిలేసింది రాష్ట్రంలో 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు కూటమి ప్రభుత్వం ఘనత రావివలస గ్రామ పంచాయతీ పరిధిలో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన టెక్కలి మండలం కేంద్రంలో రూ. 13 కోట్ల రూపాయలతో పట్టు మహాదేవి కోనేరు అభివృద్ధికి శంకుస్థాపన శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం రావివలస పంచాయితీ పరిధిలో పంచాయతీ రాజ్ శాఖ నిధుతో రూ.11.28 కోట్లతో అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం అయిదేళ్లూ పల్లెల అభివృద్ధిని పూర్తిగా వదిలేసిందని , కనీస మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు కష్టాలు పడ్డారని విమర్శించారు. గ్రామాలు అభివృద్ధి దిశగా నడిపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రావివసల గ్రామ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం వివలస గ్రామ ప్రధాన వీధిలో రూ.80 లక్షలు, దామో దరపురంలో రూ.90 లక్షలు, చిన్న నారాయణపురంలో రూ.60 లక్షలతో సీసీ రహదా రులు, కాలువలు నిర్మాణ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పాత కాలనీలో రూ.51 లక్షలు, కొత్త కాలనీలో రూ. 60 లక్షలతో కాలువల ఏర్పాటు శంకుస్థాపన చేశారు. అలాగే నౌపడ- రహ దారి నుంచి చిన్ననారాయణ పురం గ్రామానికి ఇరువైపులా రక్షణ గోడల నిర్మాణం కోసం రూ.1.50 కోట్లతో సీసీ రోడ్డు, రూ.50 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు శంకుస్థాపన చేశారు. చిన్ననారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.50 లక్షలతో రహదారి, రూ.30 లక్షలతో శ్మశానవాటికకు మార్గం, రావివలస, దామోదరపురం,



చిన్ననారాయణపురం గ్రామాల్లో శ్మశానవాటికల అభి వృద్ధికి రూ.75 లక్షలు రావివలస నుంచి ఎండలమల్లి కార్జున స్వామి దేవస్థానానికి రూ.3 కోట్లతో రహదారి కొత్తకాలనీలో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి రూ.12 లక్షలు, డ్వాక్రా భవనం నిర్మా ణానికి రూ.30 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.ఇంటిం టికీ కుళాయిల ద్వారా నీరందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. గత వైసీపీ ప్రభుత్వం హామీలకే పరిమితమైంది రాష్ట్రంలో తల్లికి వందనం పథకం అమలు చేశాం. తల్లుల ఖాతాలో నగదు జమ చేశామని చెప్పారు. రాష్ట్రంలో 67 లక్షల మంది లబ్ధిదారులకు ఖాతాలో నగదు జమ చేశామని చెప్పారు. తల్లికి వందనం అమలు కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు.సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాద న్నారు.చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాలలు తెరిచిన రోజే, పిల్లలకు కొత్త పుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, బూట్లు, సాక్సులు పిల్లలకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణ మూర్తి, తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవల తోనే గుర్తింపుఉక్కు జిఎం వీరేశం



**ఉక్కు నగరం, జూన్ 15, మేజర్‌న్యూస్:** సేవల తోనే గుర్తింపు లభిస్తుందని ఉక్కు జనరల్ మేనేజర్ ఎన్. వీరేశం అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం లో 34 ఏళ్లు గా విధులు నిర్వహించి ఈ నెల 30 న ఉద్యోగ విరమణ చేయనున్న జి.ఆనంద్ ఆత్మీయ సత్కార కార్యక్రమం ఉక్కు నగరం లో జరిగింది. కార్యక్రమానికి జీ.ఎం వీరేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆనంద్ విశాఖ ఉక్కు కర్మాగారం లో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి ఉక్కు ప్రగతికి కృషి చేశారని కొనియాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో ఆనంద్ ను సత్కరించారు . తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.కె.వి.ఆర్ మోహన్ రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు జి.మల్లేశం , టి.ప్రభాకర్ , కోశాధికారి ఎన్.నర్సింగరావు , ఎం. చంద్ర శేఖర్, బి. గణేష్, అనిల్ , భిక్షం పాల్గొన్నారు.

## విత్తన బంతులతో పచ్చని వనాలు పెరుగుతాయి

### – డాక్టర్ ఎస్ పిబి రంగాచార్యులు, విశాఖ మహానగర పర్యావరణ సంయోజక్



**అక్కయ్యపాలెం, జూన్ 15, మేజర్‌న్యూస్:** విత్తన బంతులతో పచ్చని వనాలు పెరుగుతాయని పర్యావరణ సంరక్షణ గతివిధి సంస్థ విశాఖ మహానగర పర్యావరణ సంయోజక్ డాక్టర్ ఎస్ పిబి రంగాచార్యులు అన్నారు. ఆదివారం ఉదయం విశాఖ మహానగరంలోని సీతమ్మధార కొండపైన పర్యావరణ సంరక్షణ గతివిధి, వనమాలి, సిటిజి, ప్లాంట్ ఎ హోప్, జెడి ఫౌండేషన్, రోటరీ , ఐఐఎం, ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ సొసైటీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ల నేతృత్వంలో విత్తన బంతులు చల్లిన తర్వాత ఆయన మాట్లాడారు. శీతోష్ణస్థితి వేడెక్కకుండా ఉండడానికి ప్రతి ఒక్కరూ తమ ఆహారంగా భుజించిన పండ్ల విత్తనాలను ఒక చోట ఆరబెట్టి ఉంచాలని కోరారు. అవి ఆరిన తర్వాత పేడ మట్టి బూడిద కలిపి విత్తన బంతులు తయారు చేయాలని కోరారు. అలా తయారైన విత్తన బంతులను వర్షాకాలంలో కొండలపైన నది తీర ప్రాంతాల్లోనూ సముద్ర తీర ప్రాంతాలలోనూ చెరువు గట్ల మీద అవి మొక్కలు వచ్చి పెరిగి చెట్లు పెరిగి పెద్ద వనాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ ఈ విత్తన బంతులు తయారు చేసి కొండల మీద వేయాలని కోరారు. 19 నగరాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ కృషి చేస్తోందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చెయ్యాల్సిందే నని, లేకుంటే ఈ తరమే అనేక ఉపద్రవాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విభిన్న సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సమాజ సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లండన్ చర్చిలో 26 మందికి అభిషేకాలు



**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** వన్‌టౌన్‌లోని 220 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన లండన్ మిషన్ మెమోరియల్ చర్చిలో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 26 మంది యవనస్తులకు కోస్తాంధ్ర చర్చి ఆఫ్ సౌత్ ఇండియా ఎగ్జిక్యూటివ్ కౌన్సెల్ సభ్యుడు డాక్టర్ సదానంద్ మోజెస్ అభిషేకాలిచ్చారు. ఈ సందర్భంగా తండ్రి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్య క్రమంలో కౌన్సెల్ సభ్యులు ఎస్. రాజేష్ కుమార్, ఎ. ప్రేమ రంజన్, వై. షర్మిలా విజయ్ , ఎస్‌వీఎస్ కుమార్; చర్చి కార్యదర్శి బీఏఎస్ రాజామణి, కోశాధికారి డానియల్ సుందర్ ట్రూమన్, సభ్యులు మార్గరెట్ రాణి మోజెస్, కె. విక్టర్ ధర్మరాజు, ఏసు దాస్, జోయల్ రత్నం మరియ దాస్, సోని బక్ల, దీనా కుమారి, జాన్ విజయ్ కుమార్ , శ్రీధర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జనసేన ఆర్థిక భరోసా



**ఆనందపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో గిడిజాల గ్రామపంచాయతీ లో దుంప.అప్పారావు, రామయ్యమ్మ,ల కుటుంబం అగ్నికి కాలిపోయి పూర్తిగ నిరాశ్రయులయ్యారు.ఈ విషయంపై స్పందించిన జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్‌ఆదేశాల తొ మండల కమిటీ నాయకులు, 20వేల రూపాయలు నగదును, నిత్యవసర సరుకులు ఆ కుటుంబానికి అందజేశారు, అలాగే బాధితుడు ఇంటి నిర్మాణానికి మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు ఇటుక అందజేస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, శివ కృష్ణ, కార్యదర్శి కే శంకర్రావు, గణేష్, కంది, సురేష్ ,కొమ్ము అప్పలరాజు ,కోరాడ రమణ ,రామకృష్ణ, లోడగల సురేష్,ఆల్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న మంత్రులు





**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** జిల్లా పర్యటన నిమిత్తం రాష్ట్ర మంత్రులు సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర ఆదివారం సాయంత్రం నగరానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో మంత్రి పార్థసారథికి సమాచార పౌరసంబంధాల శాఖ ప్రాంతీయ సంచాలకులు వి. మణిరాం, డి.డి. డి.రమేష్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సీహెచ్.సత్తిబాబు, సంస్థ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి పార్థసారథి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు గారితో నగరంలో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై పర్యటనలో పాల్గొంటారు. శాసన సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాస రావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.

## షీలా నగర్ వద్ద రోడ్డు ప్రమాద – భార్యాభర్తల మృతి





**గాజువాక, జూన్ 15, మేజర్‌న్యూస్:** షీలా నగర్ మారుతి సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కంటైనర్. భార్యాభర్తలు మృతి. మృతులు శ్రీహరిపురం కి చెందిన వారిగా తెలియ వచ్చింది. ప్రమాదంలో భార్యాభర్తలు జొన్నాడ సాయి, జొన్నాడ శాలిని అక్కడికక్కడే మృతి చెందారు. గాజువాక ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని కేజీహెచ్ కు తరలించారు.

## అందరి ఆరోగ్యమే యోగాంధ్ర లక్ష్యం

### – యోగాసనాలు లో వంశీకృష్ణ శ్రీనివాస్



**ఆరిలోవ, జూన్ 15, మేజర్‌న్యూస్:** అందరి ఆరోగ్యమే యెగాంధ్ర లక్ష్యమని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆరిలోవ మెడ్సి హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా పాల్గొని, యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీన ఎంతో ప్రతిష్ఠాత్మికంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోడీ సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ప్రముఖులు పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రపంచ పటంలో విశాఖను గర్వంగా చెప్పుకునే రోజు ఈ నెల 21 వ తేదీ అని, 5 లక్షల మంది పైగా యోగాంధ్ర పాల్గొంటారని తెలిపారు. అనంతరం యోగాలో పాల్గొన్నారు. అనంతరం యోగాలో పాల్గొన్న పలువురికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో మెడ్సి హాస్పిటల్ ఎండి డాక్టర్ శిరీష, డాక్టర్ మాధురి , పలువురు వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు భీమిలి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**భీమునిపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** పోలాకి .శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం , వారి సూచనల మేరకు సోమవారం నాడు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 33 కే.వి. ఆనందపురం - భీమిలి లైన్లై మరియు 33/11 కేవీ భీమిలి సబ్ స్టేషన్ లో గల 11 కేవీ వేములవలస ఇండస్ట్రియల్, 11 కేవీ భీమిలి రూరల్ ఫీడర్లు మరియు 33/11 కేవీ చేపలుప్పడ సబ్ స్టేషన్ లో గల 11 కేవీ చేపలుప్పాడ ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు లైన్ మరమత్తులు అను కార్యక్రమం నిమిత్తము జే.వి. అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు, చిలుకూరి లేఅవుట్, విలాసం, పెద్ద ఉప్పాడ,చిన్న ఉప్పాడ, గంగడిపాలెం, గోవుపేట, కొతూరు చేపలదిబ్బడిపాలెం, బోయలూరు, పెదబస ప్రాంతాలలో విద్యుత్ నిలుపుదల చేయబడునని భీమిలి ఏ. ఈ. తెలిపారు. వినియోగ దారులు మాతో సహకరించాలని కోరారు.

## మానవజాతి మార్గదర్శి శ్రీ శ్రీ

### ప్రముఖ రచాయిత, కవి గంటేడ గౌరి నాయుడు



**పార్వతీపురం, జూన్ 15, మేజర్ న్యూస్ :** మానవజాతి విముక్తికి శ్రీశ్రీ ఒక మార్గదర్శిని, ఆయన స్ఫూర్తి నేటి తరానికి ప్రేరణగా నిలవాలని ప్రముఖ రచయిత, కవి గంటేడ గౌరునాయుడు అన్నారు. శ్రీ శ్రీ 42వ వర్ధంతి సందర్భంగా ప్రజానాట్యమండలి పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పార్వతీపురం స్థానిక సుందరయ్య భవనంలో శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరునాయుడు మాట్లాడుతూ ఒక వ్యక్తి కాదు శక్తి అని పేర్కొన్నారు. శ్రీ శ్రీ అనే ద్వారాన్ని లేకుండా ఈనాటికి ఎటువంటి రచనలు లేవని అన్నారు. గురజాడ అడుగుజాడలో పయనించిన విప్లవ కిరణాలలో శ్రీశ్రీ ఒకరిని అన్నారు. కవి పదాలను కాదు రక్తాలను చిందించాలని మానవాళికి పిలుపునిచ్చిన మహా జ్ఞాని శ్రీశ్రీ అని అన్నారు. పూర్వం లోనే వర్తమాన భవిష్యత్తును కాలాని వడబోసి చరిత్రను రాసిన మహాకవి శ్రీశ్రీ నేడు అందరు హృదయాల్లో చిరకాలం నిలిచారని గుర్తు చేశారు. ఆంధ్ర సాహిత్యంలో సమకాలీన భావజాలానికి ప్రతీకగా నిలిచారని, ఆయన రచనలు సామాజిక న్యాయం, ప్రజా హక్కులు, వర్గ వివక్ష, విప్లవ భావనలపై కేంద్రీకృతమై ఉంటాయని తెలిపారు. అనంతరం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ గడిచిన వర్గ పోరాటాల చరిత్రలో శ్రీశ్రీ మార్గదర్శకాలు ఎన్నో నిలిచాయని, ఈనాటికి శ్రీశ్రీ రచనలను, ఆయన భావాలను యువకులు ఆదర్శంగా స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. నేటి ఉన్మాదపు రాజకీయాలను ఆనాడే బురద కంపుతో శ్రీ శ్రీ పోల్చారని, అదే పరిస్థితి నేడు కళ్ళ ముందు ఉందని అన్నారు. పెట్టుబడుదారుల దౌర్జన్యం, కపట రాజకీయ నాటకాలు, మత ఉన్మాదపు యుద్ధాలకు కార్మిక వర్గంతోనే అంతమందించగలమని, వీటికి సోషలిజమే ప్రత్యామ్నాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు, పిల్లా లక్ష్మునాయుడు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.భాస్కరరావు, రైతు సంఘం నాయకులు రెడ్డి లక్ష్మునాయుడు, బంటు దాసు, కె.రవీంద్ర, అప్పారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు టి.అఖిల్, రాజేష్, డివైఎఫ్ఐ నాయకులు పి.రాజశేఖర్, ఎం.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు



**రామభద్రపురం, జూన్ 15 (మేజర్ న్యూస్):** ఈ వర్షాకాలంలో దోమలు నివారించి జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మల్లికేశ్వరరావు తెలిపారు. ఆదివారం మండలంలో ఉన్న గిరిజన గ్రామాల్లో ఈ దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించారు. కాలువలు, ఇళ్లల్లో కూడా ఈ దోమల మం దులను స్ప్రే చేయించారు. అలాగే డెంగ్యూ, ఇతర వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనులకు సూచనలు, సలహాలు అందించారు. ఈ వర్షాకాలంలో ప్రతీ ఒక్కరూ వేడినీళ్లు తాగాలని సూచించారు. అలాగే ఇంటి పరిశరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, అపారిశుధ్యానికి తావు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూ నిట్ ఆఫీసర్ బలరాం, హెల్త్ అసోషియేట్ మధు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట / సాలూరు, జూన్ 15, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఏఫ్) నుండి మంజూరైన రూ.3,62,917 విలువైన ఆరు చెక్కులను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఆదివారం సాలూరులో మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇందులో భాగంగా మంజూరు అయిన మొత్తల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. లిసాలూరు పట్టణం 11వ వార్డ్ చిన్నహరిజణపేటకు చెందిన దివాకల తులసికి రూ.49,258, లిపాచిపెంట మండలం మోసురుకు చెందిన బొట్టా గౌరీ శంకరరావుకు రూ 30,700 లిమెంటాడ మండలం బాడెవలసకు చెందిన నీలిరోతూ ప్రశాంత్ కు రూ .85,000 లిమక్కువ మండలం పనసభద్రకు చెందిన కోట శేషగిరిరావుకు రూ.1,00,317 లిసాలూరు పట్టణం 7వ వార్డ్ గాంధీనగర్ కు చెందిన చింత వాసుదేవారుకు రూ .47,642 లిసాలూరు పట్టణం 21వ వార్డ్ తెలగవీధికి చెందిన వానపల్లి రమణమ్మకు రూ .50,000 ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం ఆర్ ఎఫ్ ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

## నేడు సాలూరు మున్సిపల్ ఆఫీస్ లో పిజిఆర్ఎస్

**పాచిపెంట / సాలూరు, జూన్ 15, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం సాలూరు మున్సిపల్ ఆఫీసులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాలూరు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి పిజిఆర్ఎస్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీన్ని గమనించి, తమ సమస్యలను తెలియజేయవచ్చని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ సాలూరులో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా ఆదేశించారు.

## బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో యోగాభ్యాసము



**బొబ్బిలి,జూన్ 15: మేజర్ న్యూస్:** బొబ్బిలి బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం యోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ మరియు యోగా గురువు శ్రీమతి పి. నళిని యోగా ఆసనాలు, ప్రాణాయామం నేర్పించారు.ఇంకా 3వ ఆదివారం ఇంటర్నేషనల్ మెడిటేషన్ విశ్వానికి శాంతి యొక్క వైబ్రేషన్స్ అందించ విశ్వం లో అందరూ సుఖశాంతుల తో మనశ్శాంతి తో జీవించాలనే ఉద్దేశం తో నెలలో 3వ ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థ సభ్యులు అందరూ మెడిటేషన్ చేస్తామని బ్రహ్మ కుమారీ రాజేశ్వరి అక్కయ్య తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యోగ ధాన్యం అనేది ప్రతీ ఒక్కరూ నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలి. అప్పుడే మానసిక ఒత్తిడిని అధిగమించగలము అని మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.


## కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాడదాం

### జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి



**పాలకొండ, జూన్ 15, మేజర్ న్యూస్:** కార్మికుల నడ్డి విరిచేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేంత వరకు ఐక్యంగా పోరాడదామని సిఐటియు గౌరవ అధ్యక్షులు ఎం. ఉమ మహేశ్వరి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గారమ్మ గుడి ఆవరణలో జి జెస్సి భాయ్ అధ్యక్షతన జరిగిన పాలకొండ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు,హక్కులను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారిచ్చే కమీషన్ ల కక్కుర్తి పడి కార్మిక చట్టాలు,హక్కులు రద్దు చేసి వారిని కట్టు బానిసలుగా మార్చడం కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడాన్ని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నామన్నారు.ఒక వైపు కార్పొరేట్లకు రుణాలు మాఫీ చేస్తూ,కొత్తరుణాలు ఇస్తూనే మరోవైపు పేద ప్రజలపై చిన్న మధ్య తరహా పరిశ్రమల యాజమాన్యాలపై విద్యుత్ యూజర్ చార్జెస్,జి యస్ టీ,పన్ను లు వేయడంతో వేల సంఖ్యలో పరిశ్రమలు మూత పడ్డాయని,పలితంగా కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.విశాఖ ఉక్కును నష్టాల పేరుతో ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం మానుకోవాలన్నారు.రైతుల పంటలకు గిట్టు బాటు ధర ఇవ్వకుండా,కార్పొరేట్ వ్యవసాయం పేరుతో నల్ల చట్టాలు తెచ్చి భూమిని లాక్కునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు ఆంధ్రప్రదేశ్ లో శాసన సభ్యుల వేతనాలు మాత్రమే పెంచుకుని,కార్మికుల జీతం పెంచకుండా పనిగంటలు పెంచి,ఉద్యమాల వైపు రానీయకుండా,సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.కార్మిక హక్కుల కోసం జులై 9 న జరిగే సమ్మెను పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ హిమాప్రభ బి అమరవేణి ఎస్ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మండల వైసీపీ పార్టీ అధ్యక్షుని కుమార్తె హాఫ్ సారీ ఫంక్షన్ పాల్గొన్న తాజా మాజీ ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు



లక్కవరపుకోట జూన్ 15 మేజర్ న్యూస్ ) లక్కవరపుకోట మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు గుమ్మిడి సత్యనారాయణ (సింగపూర్ ) కుమార్తె తరుణ శ్రీ వైష్ణవి హాఫ్ సారీ ఫంక్షన్ తలారి గ్రామంలోని బుద్ధ హెూంస్ రిసార్ట్స్ లో అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఎస్ కోట నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాల్ లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు వైసిపి పార్టీ మాజీ విశాఖ ఎంపీ ఎంబీబీ సత్యనారాయణ మాజీ వైసీపీ ఎమ్మెల్యే కబడి శ్రీనివాసరావు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సుధారాణి దంపతులు పాల్గొని శ్రీ వైష్ణవి ఆశీర్వదించారు అలాగే మాజీ ఎంపీపీలు ప్రస్తుతం ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు ఇతర నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల్లో కనీవినీ ఎరుగని విధంగా అమ్మాయి ఊరేగింపు కార్యక్రమం మేళతాళాలతో గుర్రపు బగ్గీ పై ఊరేగిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఎక్కడో పట్టణాల్లోపెద్ద పెద్ద వాళ్ళు నిర్వహించే కార్యక్రమం ఇక్కడ నిర్వహించడంతో ప్రజలు ఆసక్తిగా ఊరేగింపు తిలకించారు ఈ సందర్భంగా 6000 మందికి విందు భోజనాన్ని సత్యనారాయణ వివిధ రకాల వంటకాలతో వంటకాలతో ఏర్పాటు చేశారు అలాగే వివిధ సంస్కృతి కార్యక్రమాల్ని నిర్వహించారు ఈ సందర్భంగా తలారి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది

## పిడుగుపాటుకు గురైన క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 15 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, బాతుగుడబ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు మండంగి కుంబు, మండంగి గౌరీ శనివారం పిడుగుపాటుకు గురై పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం జిల్లా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీలకు బయల్దేరిన జిల్లా విజేతలు



**పార్వతీపురం,జూన్15, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా విజేతలకు ఏర్పాటు చేసిన బస్సు ఆదివారం కలెక్టరేట్ నుండి బయల్దేరింది. కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత పర్యవేక్షణ చేశారు. కార్యక్రమానికి నియమించిన అధికారులు,సిబ్బందికి అక్కడ తగు సూచనలు చేశారు.జిల్లా విజేతలు,కేర్ టేకర్స్, సిబ్బందికి మౌలిక సదుపాయాల ఏర్పాట్లుపై అడిగి తెలుసుకున్నారు.ఫస్ట్ ఎయిడ్ కిట్,వైద్య సిబ్బందిని బస్సులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగాంధ్ర పోటీల్లో విజేతలను 16,17 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎన్టీఆర్ జిల్లాకు పంపించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొని తిరిగి గమ్యస్థానానికి చేరుకునే వరకు వీరికి తగు నిర్దేశం చేస్తూ,అన్ని రకాలుగా సహకారం అందించేందుకు కార్యక్రమానికి నోడల్ అధికారిగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ కృష్ణవేణి,లైజన్ ఆఫీసర్ గా దారఘు,యోగా మాస్టర్ మోహన్ గంటాయత్, రెవెన్యూ,వైద్య,పోలీస్,స్కూల్ పిడి సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుతూ అందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. యోగాంధ్ర జిల్లా కన్వీనర్ డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లా నుండి 32 మంది విజేతలు రాష్ట్రస్థాయిలోపాల్గొంటున్నారని,సోలో,గ్రూప్ యోగాఆసనాలు,సాంగ్,క్విజ్, పెయింటింగ్,స్కిట్,ఎస్సే,పోస్టర్,షార్ట్ ఫిల్మ్ ఇలా 11 కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందినవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఒ-ఆర్బీఎస్కె డాక్టర్ టి. జగన్మోహనరావు,ఎఒ సిహెచ్. రాధాకృష్ణ,డిటి పి.లక్ష్మీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సభలు,సమావేశాలు,ర్యాలీలు, ఊరేగింపులు,ప్రదర్శనలు నిర్వహించే వారు నిబంధనలు పాటించాలి: ఎస్పీ మాధవ్‌రెడ్డి



**పార్వతీపురం, జూన్ 15, మేజర్ న్యూస్ :** ప్రజలు,నాయకులు ఎవరైనా నభలు,నమావేశాలు,ర్యాలీలు, ఊరేగింపులు,ప్రదర్శనలు నిర్వహించడానికి ముందస్తుగా సంబంధిత పోలీస్ అధికారులకు అర్జీ చేసుకొని ఖచ్చితంగా ఎస్ డి పి ఒ అధికారి నుండి అనుమతిని పొందాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారుజిల్లాలో ఎవరైనా ప్రజలు నాయకులు, సభలు,సమావేశాలు,ర్యాలీలు,ఊరేగింపులు నిర్వహించేవారికి జిల్లా ఎస్పీ కొన్ని సూచనలుచేశారు. సమావేశాలు,ర్యాలీలు,ఊరేగింపులు నిర్వహించే వ్యక్తులు వారం రోజుల ముందుగా సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలని సబ్ డివిజనల్ అధికారులు నుండి అనుమతిని పొందాలని అన్నారు. అదేవిధంగా వాటికి దరఖాస్తు చేసునే వ్యక్తులు వారి యొక్క మొత్తంవివరాలు, ఎందుకునిర్వహిస్తున్నారు, ఎంతమంది వస్తున్నారు, ప్రారంభ సమయం,ముగింపు సమయం, రూట్, స్థలం ఇలా పలు వివరాలు నమోదు చేయాలని, అలా నమోదు చేయడానికి దరఖాస్తు దారుడు దరఖాస్తు చేసుకొనే ఫారం సంబంధిత ఎస్ హెచ్ ఒ అధికారులు వద్ద లభ్యమవుతుందని తెలియజేశారు. దరఖాస్తు ఫారం లో ఉన్న ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా నింపి, వారం రోజుల ముందు సమర్పించా లన్నారు. అలా తెలియజేయడం వలన తగిన జాగ్రత్తలు,యల్ %ఒ%ఓ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు, ప్రత్యామ్నాయ దారులు మొదలైన వాటి గురించి విశ్లేషించడానికి అవకాశం ఉంటుదన్నారు. ముఖ్యంగా దరఖాస్తు చేసుకునేవారుసీనియర్వ్యక్తి,నాయకుడు,కార్యక్రమాన్ని నిర్వర్తించే సామర్థ్యం వున్న వ్యక్తులులాంటి వారు అయివుండాలన్నారు.అనుమతులు తీసుకోకపోయినా, నియమ,నిబంధనలు ఉల్లంఘించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, హెచ్చరించారు.




## అమ్మ వందనంతో తమ శాఖకు ప్రమేయం లేదు

### మక్కువ ఎంఈఓ శ్యామ్ సుందరరావు





- అమ్మ కు మంగళం పాడిన వారిపై చర్య తీసుకోవాలి
- తమ తల్లికి వందనం నగదు తమ తల్లి ఖాతాలోకి జమ చేయాలంటూ పిల్లలు డిమాండ్
- నేడు జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదు విభాగానికి ఫిర్యాదు

**మక్కువ , జూన్ 15, (మేజర్ న్యూస్) :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అందిస్తున్న అమ్మకు వందనం కార్యక్రమంతో తమ శాఖకు ఏ విధమైన ప్రమేయం లేదని మక్కువ మండల విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందరరావు స్పష్టం చేశారు. మండలంలో శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదే గ్రామంలో నివాసం ఉంటున్న కోమనపల్లి గంగ కు సంబంధించిన ఇద్దరు పిల్లల్లో కొమనాపల్లి కుమారి 5వ తరగతి చదువుతుండగా , కోమనపల్లి తేజేశ్వరరావు మూడవ తరగతి చదువుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన తల్లికి వందనం నగదు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున, ఇద్దరు పిల్లలకు గాను 26 వేల రూపాయిలు తల్లి కోమనాపల్లి గంగ బ్యాంకు ఎకౌంట్లో జమ కావలసి ఉంది. కానీ ఇద్దరు పిల్లల్లో ఆడపిల్లకు చెందిన అమ్మ వందనం నగదు 13 వేల రూపాయిలు మాత్రమే తల్లి కోమనాపల్లి గంగ అకౌంట్లో జమ అయ్యింది. కుమారుడు కోమనపల్లి తేజేశ్వరరావు సంబంధించిన తల్లికి వందనం నగదును 13వేల రూపాయలు తండ్రి కోమనపల్లి సత్యం ఖాతాలో జమయింది. ఈ నేపథ్యంలో ఆదివారము నాడు పలు దినపత్రికల్లో “ అమ్మకు మంగళం.. తండ్రికి సంబరం “ అన్న శీర్షిక వెలువడింది. ఇందుకు మండల విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందరరావు స్పందించి అమ్మకు వందనం కార్యక్రమంతో తమ శాఖకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ విధమైన ప్రమేయం లేదని తెలిపారు. ప్రస్తుతం మాత్రం ఆధార్ లింక్ కి సంబంధించి ఆప్షన్ మాత్రం తమ శాఖకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు .అయితే తల్లికి వందనం పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న నగదు , ఇక్కడ తల్లి బ్రతికుండగా.. తండ్రి బ్యాంకు ఖాతాలో జమ్మ కావడం విమర్శాత్మకంగా మారింది. తల్లి బ్రతికుండగా , తండ్రి బ్యాంకు అకౌంట్లోకి అమ్మకు వందనం నగదు జమ కావడానికి బాధ్యులు ఎవరన్నది తెలియాల్సి ఉంది. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.? తండ్రి కోమనపల్లి సత్యం గడిచిన ఐదేళ్లగా కుటుంబాన్ని విడిచి వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో కూలి పనులు చేసుకుని కుటుంబ భారాన్ని మోస్తూ , పిల్లలను చదివిస్తున్న తల్లి కోమనాపల్లి గంగ అకౌంట్లోకి కాకుండా కుటుంబంతో దూరంగా ఉన్న తండ్రి కోమలపల్లి సత్యం కు సంబంధించిన శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో గల ఎస్ బి ఐ అకౌంట్ లో తల్లికి వందనం నగదు జమ కావడంతో ప్రభుత్వ ఆ కుటుంబానికి అందించిన తల్లికి వందనం నగదు ఆ కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడకపోవడంతో తల్లితోపాటు పిల్లలు ఆవేదన చెందుతున్నారు. తమ తండ్రి కోమనపల్లి సత్యం అకౌంట్లో జమ అయిన తల్లికి వందనం నగదును , తిరిగి తమ తల్లి బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేయాలని పిల్లలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు సాలూరులో జరగనున్న జిల్లా కలెక్టర్ వారి ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేయనున్నమని విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వృద్ధుల పట్ల బాధ్యతగా మెలగాలి



**గరుగుబిల్లి, జూన్15, మేజర్ న్యూస్:** వృద్ధులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగమని, వారు తమ జీవిత అనుభవాల ద్వారా యువత రానికి మార్గనిర్దేశం చేసిన అనుభవం కలిగిన వ్యక్తులని వారి పట్ల బాధ్య త, మానవత్వం కలిగిన ఉండాలని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని మండల పరిష త్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్య క్రమంలో జడ్జి పాల్గొన్నారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమా జంలో వృద్ధుల ప్రాముఖ్యతను, అనుభవంను గుర్తించి వారిని గౌరవించాలన్నారు.వృద్ధులు మనకు మార్గదర్శకులని, వారిని గౌరవించ డం, సంరక్షించడం మన బాధ్యతని తెలిపారు.వృద్ధులు వారి హక్కులను తెలుసుకోవాలని సూచించారు.తగి నంత ఆహారం, ఆశ్రయం, దుస్తులు, వైద్య సంరక్షణతో సహా మంచి జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉంద న్నారు.సామాజిక భద్రత, రక్షణ, వివక్షత నుండి విముక్తి పొందే హక్కుందని పేర్కొన్నారు.స్వతంత్రం గా నిర్ణయాలు తీసుకునే హక్కుని చట్టం కల్పించిందని వివరించారు. దశాబ్దాల అనుభవంతో వారు మన కు ఎంతో నేర్పించారని, వారు మన నుండి అభిమానం, ప్రేమను మాత్ర మే కోరుకుంటారని, వృద్ధులు సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని జడ్జి అన్నారు.వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తగిన సహాయ సహకారాలు అందిం చాలన్నారు. వృద్ధులను ఇంట్లో ఒంటరిగా వదిలేయకుండా, వారితో ఎక్కువ సమయం గడపాలన్నారు. అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె సౌమ్య జోస్ఫిన్, లోక్ అదా లత్ సభ్యులు తిమిటి జోగారావు, ప్రభుత్వ లాయర్ బి సత్యనారాయ ణ, ఉల్లిభద్ర సర్పంచ్ ఎస్. దివ్య లక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ మరడాన తవిటినాయుడు, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు, హెచ్ సి ఎన్ ఈశ్వరరావు,తదితరు లు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: అరవింద్



**సీతానగరం, జూన్ 15, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని. ఈమేరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సూపర్ సిక్స్ పథకాల లో భాగంగా గురువారం విడుదల చేసిన తల్లికి వందనంతో విద్యార్థుల తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నా మని తెలుగుదేశం పార్టీ నాయకులు . పెదభోగిల వైస్ ప్రెసిడెంట్ కంకణపల్లి అరవింద్ అన్నారు. తల్లికి వందనం పథకం కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య మరియు ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు మండలంలో తల్లుల తరపున కృతజ్ఞతలు ఆయన తెలియ జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి ఆనందం వ్యక్తం అవు తోందని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంత మంది చదువుకుంటున్న పిల్లలు ఉన్నా అందరికీ పథకం అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కు తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల ప్రజల్లో ఆదరాభిమానాలు మరింత పెరిగా యని వెల్లడించారు. గత వైసీపీ ప్రభు త్వం కారణంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ అక్కా,చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తల్లికి వందనం పథకంను అమలు చేయ డం శు భపరిణామమని . రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికివందనం పథ కముతో తమ పిల్లలను చక్కగా చదివించుకునేందుకు తల్లులకు అవకాశం కలిగిందని అన్నారు.

## అమ్మలకు అపురూప కానుక తల్లికి వందనం: మధు



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మండ ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదనరావు పేర్కొ న్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వంద నంతో విద్యార్థుల తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండు రోజులుగా అర్హుల తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుండడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంతమంది పిల్ల లు ఉంటే అంత మందికి ఇచ్చేస్తారట అని అవహేళనచేసిన వైసీపీ నేతల కు ఈరోజు మాటలు రావడంలేదని ఎద్దేవా చేశారు. ఆరోజు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఒక్కరికి మాత్రమే ఇచ్చి మోసగించిన విషయమును మధుసూదనరావు గుర్తు చేశారు. ఈరోజు కూటమి ప్రభుత్వం ఎన్నిక ల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పి ఆహామీని నెరవేర్చ డం జరిగిందన్నారు. అయితే ఇందు లో 13000 వేల రూపాయలు తల్లులు ఖాతాలకు, మిగిలిన రెండు వేల రూపాయలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలల ఖాతాల్లో నూ జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అర్హత ఒకటే ప్రామా ణికంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఆంక్షలు పెట్టలేదని ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి అదే హామీని అమలు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట నిల బెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయు డు, మరియు రాష్ట్ర విద్య,ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కే దక్కుతుం దని ఈసందర్భంగా మధుసూదన రావు చెప్పారు.

## కృష్ణమూర్తి పార్థీవ దేహానికి నివాళులర్పించిన అలజంగి



**బలిజీపేట జూన్ 15, మేజర్ న్యూస్:** మండలం, అంపావల్లీ గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ శెట్టి వెంకటరత్నం భర్త వైసిపి సీనియర్ నాయకులు శెట్టి కృష్ణమూర్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఉదయం స్వర్గస్థులు కాగా స్థానిక నాయకులు ద్వారా విశయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండల నాయకులతో కలసి అంపావల్లి గ్రామానికి వెళ్ళి దివంగత నాయకులు కృష్ణమూర్తి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఒక మంచి నాయకుడిని పార్టీ కోల్పోయింది అని, తామంతా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెపుతూ తన ప్రగాఢ సానుభూతి ఆయన తెలియచేసారు. ఆయనతోపాటు జిల్లా పార్టీ ప్రతినిదులు, జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## టీడీపీ కురుపాం నియోజకవర్గ పరిశీలకులుగా గండి రామినాయుడు



**పాలకొండ, జూన్ 15, మేజర్ న్యూస్ :** టీడీపీ కురుపాం నియోజకవర్గ పరిశీలకులుగా గండి రామినాయుడు నియమించారు. గండి రామినాయుడు పాలకొండ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గా, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గా వున్నారు. ఈయన నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ నాయుకులు, అభిమానులు హార్షం వ్యక్తం చేశారు.

## దళిత రైతుల భూమి గుండా రోడ్డు నిర్మాణం ఆపాలి



**లక్కవరపుకోట, జూన్ 15, మేజర్ న్యూస్ :** మండలం లోని మళ్ళి వీడు గ్రామం గుండా గానివాడ గ్రామాన్ని కలుపు తూ ఇటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రోడ్డు పనులను నిలుపుదల చేయాలని కోరుతూ దళితులు నిరసన తెలియజేశారు సర్వేనెంబర్ 255 /24 గెడ్డ పోరంబోకు 1.26 సెంట్లు భూమిని గ్రామానికి చెందిన 12 మంది దళితులు సాగు చేసుకుంటున్నారు ఈ భూమి గుండా రోడ్డు వేయడం వలన దళిత పేద రైతులు భూమిని కోల్పోయి నష్టపోతున్నారు 40,000గా వ్యవసాయం చేసుకుంటూ ఈ భూమి ద్వారా పలసాయం పొందుతున్న రైతులు ఈ రోడ్డు వేయడాన్ని ఆపాలని అనధికారికంగా వేస్తున్న ఈ రోడ్డు వలన నష్టపోతున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఉన్నామని మండల అధికారులకు కూడా ఫిర్యాదు చేసుకున్నామని ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే పనులు ఆపుతున్నారని మళ్లీ మళ్లీ పనులు కొనసాగిస్తున్నారని ఈ భూమి గతంలో ప్రభుత్వం డి పట్టా ఇచ్చి ఉండదని అయితే మధ్యలో జరిగిన అగ్ని అగ్నిప్రమాదం వల్లన పట్టాలు కాలిపోయేని తిరిగి పట్టాలు ఇప్పించవలసిందిగా వారు అధికారులను కోరుతున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా ఎవరి అంగీకారం లేకుండా ఈ రోడ్డుని ఎలా నిర్మిస్తారని నష్టపోతున్న దళితులకు ఏ విధంగా న్యాయం చేస్తారో తెలపాలని అన్నారు రోడ్డు పనులు చేపడితే ఊరుకోబోమని హెచ్చరించారు ఈ నిరసనలో కాటపల్లి శ్రీను ఇతర దళితులు పాల్గొన్నారు

## అతిథులు వచ్చేసాయి



**సీతానగరం జూన్ 15, మేజర్ న్యూస్:** మండలంలోని చెల్లమ్మ నాయుడు వలస గ్రామానికి నైబీరియా పక్షులు తెల్లటి కొంగలు వచ్చేసాయి వీటి రాకతో గ్రామం మానికి సకాలంలో వర్షాలు వస్తాయని వచ్చి జూన్ నెలలో వచ్చి నవంబర్ వరకు విడిది చేస్తాయని. పక్షులు తమ గ్రామంలో ఉన్నంత కాలము వాటిని గ్రామస్తులు కాపాడుకుంటారు .

## జిల్లాకు రెగ్యులర్ జిల్లా విద్యా శాఖ అధికారిని నియమించాలి

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 15 (మేజర్ న్యూస్):** పార్వతిపురం మన్యం జిల్లాకు ఇన్ చార్జ్ డీ ఈ ఓ గా నియమించిన సాలూరు ఎమ్ ఈ ఓ రాజ్ కుమార్ ను,అలాగే డెప్యుటేషన్ పై డీ ఈ ఓ ఆఫీస్ లో పనిచేస్తున్న ఎస్ జీ టీ ఏగిరెడ్డి శంకర్ రావు ను జిల్లా అధికారులు తక్షణమే వెనక్కి పంపాలని,లేదంటే ఈ డిమాండ్ తో జూన్ 23 నుండి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలను వివిధ గిరిజన, విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.

## నేడు ఈ గ్రామాలకు పవర్ కట్




**నెల్లిమర్ల, జూన్ 15, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం సతివాడ, రామతీర్థం సబ్ స్టేషన్ల పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు టౌన్ డివిజన్ ఈఈ పి త్రినాథ్ ఆదివారం తెలిపారు. మండలంలో పినతరిమి, పెద తరిమి,బొప్పడాం, వల్లూరు, బుచ్చన్నపేట, బొప్పడాం, ఒమ్మి, మల్యాడ గ్రామాలకు ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

## బొబ్బిలి ఉప ఖజానా అధికారికి రాష్ట్రీయ గోసంరక్షక్ వీర పురస్కారం




**బొబ్బిలి, జూన్15: మేజర్ న్యూస్:** బొబ్బిలి ఉప ఖజానా అధికారి పి.వి.పద్మనాభం కు ఢిల్లీలో ఆదివారం రాష్ట్రీయ గౌరక్షక్ వీర పురస్కార్ ప్రధానం అందుకున్నారు. గో సంరక్షణ, కబేళాల మూసివేత గూర్చి చేస్తున్న కృషిని గుర్తించి ఢిల్లీలో శ్రీ శ్రీదేవి కళ్యాణ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. సుమారు 500 పైగా గోవులను కబేళాల నుండి రక్షించి, 3 అక్రమ గోవధ శాలలు మూసివేతకు కృషి, 2 గోశాలను నిర్వహిస్తునందుకు ఈ సత్కారం అందుకున్నారు.

## జిల్లా విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టి సారించాలి
### కాంగ్రెస్ నాయకులు



**గుమ్మలక్ష్మీపురం /పార్వతీపురం, జూన్ 15 (మేజర్ న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లా విద్య వింత పోకడలకు నెలవైందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు లు విలేకరులతో మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ పక్కదారి పడుతోందన్నారు. కంచే చేను మేసే విధంగా ఉన్నతాధికారులు తమ ఇష్టారాజ్యంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి అన్నారు. దానికి ఉదాహరణగా జిల్లా విద్యాశాఖ ఎదుర్కొంటున్న ఆరోపణలను చెప్పుకోవచ్చు అన్నారు. పది, ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించిన పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కూడా జిల్లాను చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా విద్యాశాఖ ఎదుర్కొంటున్న పలు ఆరోపణలను గుర్తు చేశారు. జిల్లా విద్యాశాఖలో గతంలో జరిగిన కేజీబీవీ నియామకాలపై అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. అనంతరం సీనియర్లను, అర్హులైన వారిని పక్కనపెట్టి ఒక ఎంఈఓ ను ఇన్చార్జి డిఈఓ గా నియమించడం సరికాదని పత్రికలు, జిల్లాలోని పలువురు ఎండగడుతున్నప్పటికీ పాలకుల్లో, ఉన్నతాధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. అంతేకాకుండా ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పది, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన షైనింగ్ స్టార్స్ కి ఇచ్చే చెక్కులు చెల్లుబాటు కాకపోవటం అత్యంత అవమానకరమన్నారు. చెక్కులపై తేదీలు లేకపోవడం, ఉన్న సంతకాలు చెల్లకపోవడం, ఖాతాల్లో నిల్వ లేకపోవడం, ఎంఈఓ సంతకాలు చేయటం, ఇన్చార్జి డి ఈ ఓ కి అర్హత లేకపోవడం తదితర కారణాలు వలన చెక్కులు చెల్లుబాటు కాలేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చేసిన తప్పులు సరిదిద్దుకునేందుకు చెక్కులు మళ్లీ తీసుకోవడం, ఇన్చార్జి డిఈఓ కి ఎఫ్ఎసి ఇవ్వటం ఇవన్నీ చూస్తుంటే జిల్లా విద్యాశాఖ పరిపాలన ఎటువైపు వెళుతుందోనని ప్రశ్నించారు. ఈ విషయం పత్రికలు సైతం గగ్గోలు పెడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు, పాలకులు చేసిన పొరపాట్లను సరిదిద్దుకోకపోవడం చూస్తుంటే జిల్లాలో రాజ్యాంగబద్ధ పాలన జరగటంలేదని అనిపిస్తోందన్నారు. ఇదిలా ఉండగా గతంలో ఐటిడీఏలో సస్పెన్షన్ కు గురైన ఓ ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పై డి ఈ ఓ కార్యాలయానికి తీసుకురావడం, ఆయనపై పలు ఆరోపణలు రావటం, వాటిని చూసి తిరిగి పంపించడం, మళ్లీ డీఈఓ కార్యాలయానికి రప్పించడం చూస్తుంటే అతనిపై ఎందుకు అంత మమకారమని ప్రశ్నించారు. ప్రజా సంఘాలు, పత్రికలు అతనిపై పలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఉన్నత అధికారులు పాలకులు ఎందుకు అతనిపై అంతా మమకారం చూపిస్తున్నారు అర్థం కావటం లేదన్నారు. తప్పు మీద తప్పు చేస్తూ జిల్లా విద్యాశాఖను అప్రతిష్ట పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ పై వచ్చే వ్యక్తి ఇష్టరాజ్యం సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఉద్యోగ కార్యాలయంలో వర్గాలు సైతం ఏర్పడినట్లు బయట చర్చ జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను సైతం బయటికి పంపించి యత్నంలో ఓవర్గం ఉన్నట్లు సమాచారం అన్నారు. ఈ మేరకు కొంతమంది ఉద్యోగులను మందలించాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫైలు పంపించినట్లు చర్చ జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల బదిలీల్లో భాగంగా ఓ మండలానికి ఎంఈఓగా వచ్చిన ఓ పాఠశాల హెడ్మాస్టర్లను తిరిగి యథాస్థానానికి కొంతమంది పంపించి తన పబ్బం గడుపుకునేందుకు చూస్తున్నారని, తమకు బాకాలూది ఒకే వ్యక్తికి రెండు మండలాలు అప్పగించేందుకన్న విషయం కూడా బయట చర్చ జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖలో ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ పై దృష్టి సారించి, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆరోపణలు ఎదుర్కొంటున్న నియామకాలు, ఇన్చార్జి డిఈఓ గా ఉన్న ఏడిని కాదని, జూనియర్ ఎంఈఓ ను ఇన్చార్జ్ డిఇఓ నియామకం, ఎఫ్ ఎ సి ఇవ్వటం, ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ తదితర వాటిపై తగు దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## వివేకానంద జీవితం అందరికీ ఆదర్శం



**నెల్లిమర్ల, జూన్ 15, మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చెప్పారు. నెల్లిమర్లలోని వివేకానంద ధ్యాన మందిరం వద్ద ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం లో అల్లూరు మూర్తిరాజు(మధు), విశాఖపట్నం రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వసంవేద్యానందజీ, రాజమండ్రి రామకృష్ణ మఠం అధ్యక్షులు పరిజ్ఞేయానందజీ మహరాజ్, చెంగల్పపట్టు రామకృష్ణ మిషన్ కార్యదర్శి వేదప్రియానందజీ మహారాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని చెప్పారు. రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి కార్యదర్శి టి జగన్నాథ రాజు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించాలి



**పాచిపెంట / సాలూరు, జూన్ 15, మేజర్ న్యూస్:** సాలూరు లో లేఖ్య ఎంటర్ప్రైజ్ పసుపు ప్రాసెసింగ్ యూనిట్ అధినేత అల్లాడి సునీత కు ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త గా ఫాఫ్సీ అవార్డ్ వచ్చిన సందర్భంగా ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు ఆమెను అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో స్థానిక వనరుల్ని పూర్తిగా వినియోగించుకునేలా పరిశ్రమల స్థాపన జరగాలని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పసుపు ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించి, ఒడిదుడుకులును ఎదుర్కొని విజయవంతంగా పరిశ్రమ నడుపుతున్న సునీతని అభినందించి, ఆ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని ఆరా తీశారు. ఈ యూనిట్ సిబ్బంది, కార్మికుల్లో ఏభై శాతం మంది గిరిజన మహిళలు ఉన్నట్లు తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు. ఆమె విజయం చాలా మందికి స్ఫూర్తి కలిగిస్తుందని, గ్రామీణఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ప్రతీ మహిళా చైతన్యం వంతం కావాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. ఆయనతో బాటు, స్వర్ణలత సునీతని అభినందించారు.

## సీతంపేట టిటిడి ఆధ్వర్యంలో యోగా



**సీతంపేట జూన్ 15 మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆదేశాలు మేరకు సీతంపేట టిటిడి సిబ్బంది ఆధ్వర్యంలో యోగా ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఏ బాలచంద్రన్ టెంపుల్ ఇన్చార్జ్, కే హర్ష వేద పారాయణం, కేజీ గౌతమ్ కృష్ణ, వి జగదీష్, యు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ద్వారా చేరుకుముడి గెడ్డ పనులు చేపట్టి సాగు నీరు అందించాలి



**పార్వతీపురం, జూన్ 15, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులు ద్వారా చెరుకు ముడి గెడ్డ పనులు చేపట్టి సుమారు 1500 ఎకరాలకు సాగు నీరు అందించాలని సి పి యం నాయకులు పి రాము డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్వతిపురం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా, డోకి సేల పంచాయితీ లో చెరుకుమడి గెడ్డ నుంచి బట్టి కాలువని ఉపాధి హామీ ద్వారా గెడ్డ పనులు చేస్తామని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పారం ఫాండ్ పనులే చేయాలని చెప్పారన్నారు. అయితే ఈ పరిస్థితులే అని అడగగా ఆ బట్టి గురించి మాకు తెలియదని చెప్పి ఉన్నారు అధికారులు. అయితే ఇప్పుడు జూన్ నెల వచ్చినది. అయితే ఈ బట్టీలు వెంబటే పొలానికి నీరు రావాల్సి ఉన్నది. ఈ బట్టి మీద ఆధారపడి 1500 ఎకరాలు ఆధారపడి ఉన్నాయి. ఈ గెడ్డ నుంచి నీరు రాకపోతే 1500 ఎకరాలు ఎడారిగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే ఈ బట్టి పనులు మరొక రెండు వారాలు ఉపాధి హామీ లో ఈ పనులు ఇవ్వాలని సిపిఎం పార్టీ నాయకులు పి . రాము డిమాండ్ చేస్తున్నారు. తేలు నాయుడు వలస దగ్గర్లో ఉన్న బట్టి గడ్డ నుండి తేలు నాయుడు వలస వరకు ఆబట్టిని తక్షణమే ఉపాధామీలో పెట్టి ఆ బట్టి నీ బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఆబట్టి మీద ఆధారపడి 1000 ఎకరాలు ఉన్నాయి. ఆబట్టి బాగు చేయకపోతే ఈ1000 ఎకరాలు కూడా ఎడారిగా మారిపోయే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు కురిసినప్పుడల్లా బట్టి వెంబట నీరు రాక, గడ్డలల్లే నీరు పోతుంది వలన చిన్న సన్నకార రైతులందరూ కూడా వీటి మీదే ఆధారపడి ఉన్నారు. ఈ కల్వల నుంచి నీరు ప్రవహించకపోతే రైతులందరూ కూడా రోడ్డుమీద పడే అవకాశాలు కూడా ఉన్నాయి. తక్షణమే ఈ బట్టి పనులు వెంటనే ప్రారంభించాలని సి పి యం పార్టీ నాయకులు పి . రాము డిమాండ్ చేస్తున్నారు. పనులు ప్రారంభించక పోతే రైతుల అందరితో కలిసి కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున రైతులందరం కలిసి ఆందోళన చేస్తామని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు.

## జాతీయ కబడ్డీ ఎంపికలకు పాలకొండలో శిక్షణ



**పాలకొండ, జూన్ 15, మేజర్ న్యూస్:** జాతీయ స్థాయి లో జరిగే కబడ్డీ పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపిక కు పాలకొండ లో శిక్షణ ఇస్తున్నట్లు మన్యం జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్ల కొండలరావు, జిల్లా అధ్యక్షులు కోడి సుధ,జిల్లా కార్యదర్శి వెన్నపు చంద్ర శేఖర్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జాతీయ కబడ్డీ జట్టు ఎంపిక కోసం నేటి నుండి వారం రోజుల పాటు శిక్షణ ఉంటుందని, ఈ నెల 24వ తేదీన రాష్ట్ర కమిటీ పాలకొండ విచ్చేసి శిక్షణ లో వున్న 24 మంది ప్లేయర్స్ లో 14 మంది తుది జట్టు ను ఎంపిక చేస్తుందని వారు తెలిపారు. తుది జట్టు ఈ నెల 30 వ తేదీ నుండి జరుగు హరిద్వార్ లో జాతీయ కబడ్డీ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ శిక్షణ లో పాల్గొన్న ప్లేయర్స్ కు అవసరమైన వసతి, భోజన సదుపాయాలను పల్ల కొండలరావు సమాకురుస్తానారు. ఈ సందర్బంగా పల్ల కొండలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లో కబడ్డీ పోటీలకు అద్భుతమైన ప్లేయర్స్ వున్నారని, వారిని జాతీయ స్థాయి లో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశం లో కబడ్డీ కోచ్ జితేందర్, సోంబాబు,రమేష్,రామకృష్ణ, లక్ష్మణ రావు, రామినాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎం. అలమండలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం.అలమండ ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ దాడి జగన్ ఆదివారం శంకుస్థాపన చేశారు. జడ్పీ జనరల్ నిధులు రూ.10 లక్షలతో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు సర్పంచ్ జగన్ తెలిపారు. ఈ పనులను త్వరతగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పంచాడ సింహాచలం నాయుడు, ఎంపీటీసీ పోతల వెంకటరావు, వైసీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు, గ్రామ పెద్దలు యర్రా నరసింహమూర్తి, బండారు ప్రసాదరావు, యామాద్రి పోలీస్, చిన్నం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మేడివాడ విద్యుత్ సరఫరా అవాంతరాలకు బాధ్యులెవరు?

**రావికమతం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడ మేజర్ పంచాయతీ లో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు, లో వోల్టేజ్ సమస్య జఠిలింగా మారింది. ఈ గ్రామంలో ఉదయం కనీసం ఫ్యాన్లు తిరగవని, విద్యుత్ నీటి పంపులు పనిచేయవని, రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా లేక గ్రామం అంధకారంలో మగ్గుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఈ సమస్యపై సర్పంచ్ అధికారికంగా ఫిర్యాదు చేసినప్పటికీ వాస్తవాలు తెలుసుకొనుటకు విద్యుత్ శాఖ అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడలేదని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో 15 కె.వి ట్రాన్స్ఫార్మర్లు 7, 40 కెవి ట్రాన్స్ఫార్మర్లు 3, 25 కె.వి ట్రాన్స్ఫార్మర్లు 4 డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసినట్లు అనధికార సమాచారం. అత్యధిక వినియోగదారులు వేసవిలో ఎయిర్ కండిషనర్లు ఉపయోగించడంతో ట్రాన్స్ఫార్మర్లపై ఒత్తిడి పెరిగి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్థాయి విద్యుత్ ఉద్యోగులు అంటున్నారు. డిమాండ్ కు తగిన ట్రాన్స్ఫార్మర్లు లేకపోవడమా? గ్రామస్థాయి అధికారులు స్థానికంగా నివాసం లేకపోవడం వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందా? బహిర్గతం అయ్యేందుకు ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టాల్సి ఉంది. ఈ విషయమై డివిజన్ జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



**మునగపాక, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో ఫాదర్స్ డే సందర్భంగా సర్పంచ్ దిమ్మల అప్పారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి యువకుల తల్లిదండ్రులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తండ్రి స్థానంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ పిల్లల మంచి చెడ్డలను, చూసుకొని బాధ్యతగా పిల్లలను పంచి ఉన్నత శిఖరాలలో చూడాలని తల్లిదండ్రుల ఆశ అని అన్నారు, నేటి యువకులే రేపు తండ్రులని ప్రతి యువకులు తల్లిదండ్రులని పూజించాలని, వారి మంచి చెడ్డలను, ఆరోగ్య విషయాలలో జాగ్రత్త వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో దిమ్మల నూకరాజు, శివ, డీలర్ గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం




**మునగపాక, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ ప్రారంభించారు, అనకాపల్లి నటరాజ ఆప్టికల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నారని, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారన్నారు, కంటి శుక్ల సమస్య ఉన్న 20 మందిని గుర్తించి వారిని విశాఖపట్నం ఆసుపత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్ చేసి , ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ , వారి స్వగ్రహాలకు తిరిగి పంపిస్తామని ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ అన్నారు

## రైతులకు పశు దానా బేసిన్లు పంపిణీ



**మునగపాక, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో విశాఖ డైరీ రైతులకు ఆదివారం సంఘ అధ్యక్షులు శరగడం జగన్నాధ రావు, విశాఖ డైరీ మాజీ డైరెక్టర్, కంచరపాలెం పాలిటెక్నిక్ రిటైర్డ్ హెచ్ ఓ డి భీమిశెట్టి లక్ష్మణరావు చేతుల మీదగా 116 మంది పాడి రైతులకు బేసిన్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డైరీ కి పాలు సరఫరా చేసి, విద్య, వైద్య, ఆరోగ్య, వంటి సదుపాయాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి ఒమ్మి వెంకటరమణ, భీమిశెట్టి నాయుడు, మల్ల జగన్నాథరావు, కొయిలాడ సూరిబాబు, బీ సెట్టి భాస్కరరావు, సరగడం రమణమ్మ, భీమిశెట్టి లక్క మాణిక్యాలు, సరగడం గౌరీశ్వరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## జాప్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి వేణు జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి వేణు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాప్ యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆవిర్భావం



నుండి ఈయన రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ, జాప్ యూనియన్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల సాధనకు యూనియన్లకు అతీతంగా అందరూ పోరాడవలసిన అవసరం ఉందన్నారు.

## చదువులో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థినికి లాప్ టాప్ అందజేసిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్



**పాయకరావుపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన బొడ్డపాటి నళిని దువ్వాడ విజ్ఞాన్ కాలేజీలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం (ఇసిఇ) చదువుతోంది. చదువులో ప్రతిభ కనబరుస్తూ అధ్యాపకులు, సహచర విద్యార్థుల మన్ననలు పొందుతోంది. ఈ విషయం తెకుసుకున్న పాల్మెన్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మత్స్యకార నాయకులు మైలపల్లి అశోక చక్రవర్తి తన సొంత నిధులు15 వేలు రూపాయలు అందజేయగా, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) తమ స్ఫూర్తి ఫౌండేషన్ సహాయ నిధి నుంచి 15 వేలు రూపాయలు జమచేసి మొత్తం 30 వేలు రూపాయలు ఖరీదు గల లాప్ టాప్ ను ఆదివారం పాయకరావుపేటలో అందజేశారు. విద్యాభ్యాసంలో మరింతగా రాణించి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నళినిని ఆశీర్వదించారు. ఈ సంధర్భంగా తనకు ఎంతో విలువైన లాప్ టాప్ ను అందజేసిన అశోక చక్రవర్తి, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావుకు విద్యార్థిని నళిని కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్) సతీమణి నేమాల నాగమణి (బుజ్జి), వీరి ముద్దుల కుమార్తె స్ఫూర్తి నైనిత, నేమాల గంగాధర్ యాదవ్, ముత్తి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగ దినోత్సవానికి ప్రజలు అందరు భాగస్వామ్యం కావాలి



**అక్కయ్యపాలెం, జూన్ 15, మేజర్‌న్యూస్:** యోగ దినోత్సవం పురస్కరించుకొని దేశ ప్రధాన మంత్రి వర్యులు నరేంద్ర మోడీ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి గౌరవనీయులు కే పవన్ కళ్యాణ్ పాల్గనే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలనీ మాజీ మంత్రి వర్యులు , చిలకలూరిపేట శాసన సభ్యుల ప్రత్తిపాటి పుల్ల రావు తెలియచేసారు . ఆదివారం విశాఖపట్నం గురుజాడ కళాక్షేత్రం లో యోగాంధ్ర కార్యక్రమం కోసం ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పి. విష్ణు కుమార్ రాజు ఆద్వర్యంలో బి ఎమ్ ఆర్ డి ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ , జనసేన పార్టీ నార్త్ నియోజకవర్గం ఇంచార్జిఎ పసుపులేటి ఉష కిరణ్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా తీసుకున్న యోగాంధ్ర కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గ ప్రజల్లో అందరికి ఈ యొక్క కార్యక్రమం పై అవగాహనా కల్పించాలని సూచించారు, ఈ యొక్క కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలందరూ 21 వ తేదీన విశాఖ తీరం లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం కి తరలి రావాలని కూటమి నేతలు పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ గారు, బీజేపీ యువనేత శ్యామల దీపికా గారు, బీజేపీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పరశురామ్ రాజు , టీడీపీ విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ పొలమరశెట్టి శ్రీనివాస్ , వివిధ వార్డ్ కార్పొరేటర్ లు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ లు, వార్డ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ అధికారులు పాల్గున్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూన్ 15, మేజర్‌న్యూస్:** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలోగల చిన్నబాడాంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలు గా నిలిచిన ఎన్‌ఎన్ ఎలివన్స్ జట్టుకు, రన్నర్గా నిలిచిన వేణు ఎలివెన్స్ జట్టుకు ఆదివారం ఆమె బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం,ఆరోగ్యం వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు.అదే విదంగా ప్రతీ ఒక్క క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని నేటి ఓటమే భవిష్యత్తులో గెలుపుకు పునాది అని గుర్తించాలన్నారు.క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి వెళ్లిన వారికి ప్రభుత్వం గుర్తించి వారికి ఉద్యోగాలలో ప్రత్యేక కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిండం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ.బాబూరావు,పీరుకట్ల విఠల్ రావు,మలిపెద్ది నరేంద్ర కుమార్,లొడగల కామేశ్వరరావు,గాలి క్రిష్ణారావు,గురిటి సూర్యనారాయణ,బడ్డ నాగరాజు,క్రికెట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇంటర్ పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

### -గురువులను సన్మానించిన 2006-2008 పూర్వపు విద్యార్థులు



**కోటబొమ్మాళి, జూన్ 15, మేజర్‌న్యూస్:** 2006-2008 సంవత్సరాలలో కోటబొమ్మాళి విక్టరీకళాశాలలో ఇంటర్మీడియట్ చదువు కున్న విద్యార్థులు, అధ్యాపాకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల గెట్ టు గెథర్ ఆదివారం నాడు కొత్తపేటలో గల విక్టరీ జూని యర్ కళాశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల సమ్మేళనంగ జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు, గురువుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు పలు సరదా కార్యకలాపాలు నిర్వహించ బడ్డాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా విక్టరీ విద్యా సంస్థల డైరెక్టర్ హెచ్. ఎస్. ప్రసాద్ హాజరై, విద్యార్థి-గురు సంబంధం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అధ్యాపాకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగాలు కార్యక్ర మానికి మంచి ఆకర్షనీయంగా నిలిచింది. మధ్యాహ్నం రుచికరమైన భోజనంతో కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రాజెక్టర్ వేసిన బొమ్మని చూసి పేరును, సినిమా పేరు చెప్పడం, అంతా క్షరీ లతో ఈ గెట్ టు గెథర్ సృష్టించిన ఆనందం, స్నేహబంధం హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయాయి. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు, అధ్యాపకులు మధ్య సాన్నిహిత్యాన్ని పెంచడమే కాక, విద్యాలయ వాతావర ణాన్ని మరింత ఉత్సాహ భరితంగా మార్చాయి. మరో సారి ఇలాంటి సమ్మేళనం కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మొత్తా నికి ఈ కార్యక్రమం ఆనందో త్సాహాల సమ్మేళనంగ మారింది.

## బీజేపీ లో చేరిన చింతలబడవంజ గ్రామస్తులు

### సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించిన బీజేపీ జిల్లా రధ సారధి



**కొత్తూరు, జూన్ 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం యల్ యన్ పేట మండలం చింతల బడవంజ గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు సమక్షంలో బీజేపీ లో చేరారు. నలపై కుటుంబాల వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సిరిపురం మాట్లాడుతూ 11సంవత్సరాలమోడీ పాలన లో దేశం, రాష్టంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రస్తుతం మోడీ సేవలు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. ఆయన సేవలు గుర్తించి మీలాంటి యువత పార్టీలోనికి చేరడం ఆయన సంతోషం వ్యక్తం చేశారు.మీ వంటి యువకులు ప్రతిఒక్కరు కృషి చేసి మండలంలో పార్టీ పాటిష్టత కు కృషి చేయాలని అన్నారు.మోడీ అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోనికి తీసుకొని వెళ్లాలని అన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాసినని అన్నారు. కార్యక్రమంలో పూర్వ మండల అధ్యక్షులు వాన వెంకట రమణ , నూతన మండల అధ్యక్షు లు మహంతి రవి, ప్రధాన కార్యదర్శి గండివలస సోమేశ్వరరావు,రవీంద్ర పానీగ్రాహి ,చింతాడ జాన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ వికసిత భారత్ సంకల్ప సభ



**టెక్కలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, ప్రధాన కార్యదర్శి నీతింటి రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా టెక్కలి నియోజకవర్గం కన్వీనర్ అట్టాడ రవిబాబ్జి, పూర్వ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వర రావు, ఈ కార్యక్రమ ఇంచార్జి మరియు యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి విచ్చేశారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశానికి మోదీ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందనీ తెలియజేస్తూ. గత11సంవత్సరాలలో, మోడీ ప్రభుత్వం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే నిబద్ధతనే సంస్కృతిగా మార్చింది. మరియు భద్రతను అత్యంత ప్రాధాన్యతగా చేస్తూ ప్రపంచం యొక్క విశ్వాసం ఇది నవ భారతదేశం అనే నినాదంగా ముందుకు సాగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారతదేశం అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క అమృత కాలంలో - సేవ, సుపరిపాలన మరియు పేదల సంక్షేమంపై దృష్టి సారించి అభివృద్ధి యొక్క కొత్త ప్రయాణాన్ని ప్రారంభించింది. మోడీ ప్రభుత్వం ప్రతి పథకం యొక్క గుండెలో ప్రజా సంక్షేమం ఉంది, ఇది సాధారణ పౌరుల జీవితాలను సులభతరం చేయడం మరియు ప్రపంచ వేదికపై దేశాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది. గత 11 సంవత్సరాలుగా, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో, ప్రభుత్వం సరిహద్దులను భద్రపరిచింది, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది మరియు ప్రతి పౌరుడికి సాంకేతికతను అందించింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేయడం ద్వారా భారతదేశం తన సంకల్పాన్ని ప్రదర్శించింది. భారత్ ఒక శక్తిగా అవతరించిందని మాట్లాడ్డం జరిగింది. అనంతరం వికసిత భారత్ సంకల్పం 2047 ప్రతిజ్ఞ ప్రజలతో చేయించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం కో కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు జన్నీ పరమేష్, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు ఉమాబాబు, రామ్మోహన్, మహిళా నాయకులు రాదా మరియు స్త్రీ మార్తమూర్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## రౌడీషీటర్లు,నేర చరిత్ర గల వారకి జిల్లా పోలీసులు కౌన్సెలింగ్



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** గొడవలు, నేరాలకు దూరంగా ఉండాలి అని,రౌడీషీటర్లు,నేర చరిత్ర గల వారకి జిల్లా పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో సీఐలు, ఎస్ఐలు రౌడీషీటర్లకు, నేరచరిత్రగలవారికి, పాత నేరస్తులకు,చెడునడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీకాకుళం 2 పట్టణ, ఆమదాలవలస పోలీసు స్టేషన్లు సహా జిల్లాలో ఉన్న పోలీసు స్టేషనులో రౌడీషీటర్లకు ఆయా పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ మేరకు పాత నేరస్థులు, రౌడీ,సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ చేసి చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షిందిలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసు వారి ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఎవరైనా సత్ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీసు శాఖ ఎల్లపుడూ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని, నేర ప్రవృత్తి విడనాడాలి అని తెలిపారు.

## బోయిన సోదరులకు మాతృ వియోగం



**కోటబొమ్మాళి, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్ ల మాతృమూర్తి బోయిన ప్రేమకుమారి ఆదివారం స్వగృహం నందు స్వర్గస్తులయ్యారు. దీంతో బోయిన కుటుంబం ఇంత తీవ్ర విషాదం నెలకొంది. ఆమె మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వైభవంగా శ్రీ నీలమణి దుర్గ ఆలయ వార్షికోత్సవం



**టెక్కలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలం విక్రంపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ భవాని ఆలయ 14వ వార్షికోత్సవం ఆదివారం ఆలయ నిర్మాణం దాతలు నేతింటి రాజారావు, మహాలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, సామూహిక హారతి, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు నిర్మించి పేదవారికి గృహాలు మంజూరు చేయాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. సింహాచలం



**డుం్బ్రిగుడ, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని అరమ పంచాయతీ జుర్రిపాడు గ్రామంలో పూర్తిగా గ్రామమంతా సిసి రోడ్లు నిర్మించి పేదవారికి గృహాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. సింహాచలం డిమాండ్ చేశారు. జుర్రిపాడు గ్రామంలో ఆయన సందర్శించి గిరిజనుల నుంచి గ్రామ సమస్యలు, గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుర్రిపాడు గ్రామంలో సిసి రోడ్లు పూర్తిగా గ్రామంలో నిర్మించకపోవడం వల్ల వర్షాలు పడితే గ్రామమంతా బురద మయంగా మారి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో వర్షాలు పడితే గ్రామమంతా బురదమయంగా మారుతుందని, దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడతారని చెప్పారు. జుర్రిపాడు గ్రామంలో కొంతమంది పేద గిరిజనులకు గత ప్రభుత్వ హాయంలో పట్టాలిచ్చి స్థలాలు మరిచారని చెప్పారు. అప్పట్లో గృహాలు మంజూరైనట్లు పట్టలు ఇవ్వడంవల్ల గిరిజనులు ఉండే పెంకుటిల్లులు కూడా పడగొట్టి ప్రస్తుతం గుడిసెల్లో ఉంటున్నారని చెప్పారు. పేద గిరిజనులకు ఎటువంటి స్థలాలు గృహాలు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా కల్పించకపోవడం వల్ల గిరిజనులు పలు ఇబ్బందులు పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం స్పందించి గ్రామంలో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు గ్రామమంతా నిర్మించి పేద గిరిజనులకు గృహాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు గ్రామ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

## ఇళ్ల నిర్మాణ బిల్లులు చెల్లించకుంటే ఉద్యమం



**అరకులోయ, జూన్ 15, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లకు సంబంధించిన బిల్లులు చెల్లించకుంటే ఉద్యమిస్తామని ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ అధ్యక్షుడు, సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెల.చినబాబు హెచ్చరించారు.ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులతో ఆయన ప్రత్యేకంగా ఆదివారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నాయకుడు గెమ్మెల.చినబాబు మాట్లాడుతూ బిల్లుల మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తుండడంతో ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచి పోయాయన్నారు. లింటల్ లెవెల్ వరకు ఇళ్ల నిర్మాణాలు జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ లబ్ధిదారుల ఖాతాలో ఇంతవరకు డబ్బులు జమ కాలేదని ఆయన చెప్పారు.సుంకరమెట్ట పంచాయతీకి చెందిన సంఘం వలస,దాబుగుడ,గంగుడి గ్రామాల్లో ఆదిమ జాతి గిరిజనులు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మిస్తున్న ఇళ్ల స్వరూపాన్ని పరిశీలించి బిల్లులు మంజూరు చేయకపోతే ఆందోళన బాట పడతామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఒక వైపు 2026వ సంవత్సరం మార్చి నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని గడువు విధించిందని,ఆ గడువును పరిగణలోకి తీసుకుని ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే పనిలో ఉన్నప్పటికీ బిల్లుల మంజూరులో మాత్రం ఆలస్యం జరుగుతోందని ఆయన వాపోయారు.బిల్లులు మంజూరు కాక మొండి గోడలతో పిఎం జన్మన్ పథకం ఇల్లులు దర్శనమిస్తున్నాయని సర్పంచ్,ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షుడు గెమ్మెల. చినబాబు తెలిపారు.

## కృష్ణకుమారికి విశిష్ట సేవా కీర్తి పురస్కారం



(పురస్కారమందుకుంటున్న కృష్ణకుమారి)

**అరకులోయ, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిఏ)మహిళా విభాగం అధ్యక్షురాలు కె. కృష్ణకుమారి రాష్ట్రస్థాయి విశిష్ట సేవా కీర్తి పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులోని చిక్కడపల్లి లో గల కళా మారుతి వేదిక (త్యాగరాయ గాన సభ) వద్ద పలువురు ప్రముఖుల చేతుల మీదుగా సోషల్ సర్వీస్ చేపట్టిన కృష్ణకుమారి శనివారం సోషల్ సర్వీసు పురస్కార అవార్డు తీసుకున్నారు.గ్లోబల్ ఫౌండేషన్ 9వ ఉత్సవాలను పురస్కరించుకొని గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డు 2025 సందర్భంగా సామాజిక సేవలో నిమగ్నమైన కృష్ణకుమారికి విశిష్ట సేవా కీర్తి పురస్కారం ప్రకటించి కళా మారుతి వేదిక ప్రాంగణంలో ప్రముఖ వ్యక్తుల మధ్య అందజేసి ప్రోత్సహించారు.రాష్ట్రస్థాయి విశిష్ట సేవా కీర్తి పురస్కారం అందుకున్న కృష్ణకుమారికి గిరిజన ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ గిరిజన ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛ ంద సేవా సంస్థ నిర్వాహకులు,పాత్రికేయులు ఆదివారం అభినందించారు.

## అరకులోయలో తేలికపాటి వర్షం

**అరకులోయ, జూన్ 15, మేజర్‌న్యూస్:** అరకులోయ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం తేలికపాటి వర్షం కురిసింది.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజానీకం అల్లాడిపోయింది. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పు చోటు చేసుకుంది.వాతావరణంలో సంభవించిన పెను మార్పుల కారణంగా ఓ మోస్తారుగా వర్షం పడింది.దీంతో వేడెక్కిన అరకులోయ పర్యాటక కేంద్రం కాస్త చల్లబడింది.ఈ తేలికపాటి వర్షంతో పాటు ఈదురుగాలులు,ఉరుములు, మెరుపులకు పిడుగు పడుతుందేమోనని భావించి భయాందోళన చెందిన పశువుల కాపరులు చీకటి పడక ముందే మూగజీవాలతో ఇళ్లకు చేరుకున్నారు. మండలంలోని బస్కీ మారుమూల గ్రామ సమీపంలో శనివారం పిడుగు పడటంతో పశువులను మేతకు తీసుకువెళ్లిన ఐదుగురు గిరిజనులు పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.ఈ బాధిత గిరిజన రైతుల ప్రాణాలకు ఎటువంటి ముప్పు లేదని వైద్య సిబ్బంది తెలిపారు. పిడుగుపాటుకు గురైన బాధితులను ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు కిండంగి. రామారావు పరామర్శించారు.

## బొబ్బిలి మున్సిపాలిటీలో 90 లక్షల రూపాయల నిధులు మంజూరు

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపి కలిశెట్టి



**బొబ్బిలి, జూన్ 15: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గొల్లపల్లి అంబేద్కర్ కాలనీలో 90 లక్షల రూపాయలు ఎంపీ ల్యాండ్స్ నిధులతో నిర్మిస్తున్నటువంటి అభివృద్ధి పనులకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మరియు బొబ్బిలి శాసనసభ్యులు బేబీనాయన ఆదివారం శంకుస్థాపన చేయడం జరిగింది.తొలిత దాడితల్లి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.తల్లికి వందనం అందుకున్నటు వంటి తల్లులు మరియు పిల్లలతో బొబ్బిలి అగురు వీధిలో మాట్లాడడం జరిగింది. బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త మరిసర్ల రామారావు, మున్సి పల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు,పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

## ఏనుగుల సంచారంపై ఫారెస్ట్ అధికారులతో చర్చిస్తున్న సర్పంచ్ వసుంధర

**బొబ్బిలి, జూన్ 15, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం, ముత్తావలస గ్రామ సమీపంలో ఏనుగుల గుంపు సంచారంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై ఫారెస్ట్ అధికారులకు సమాచారం పంపించగా వెంటనే సంఘటనా స్థలానికి ఫారెస్ట్ అధికారులు, రెస్క్యూ టీం చేరుకుని పరిస్తితిని సమీక్షించి,



ఏనుగుల గుంపును గ్రామంలోకి వెళ్ల నీయకుండా అదుపు చేసి సమీక్షిస్తున్నారు. దీనిపై గ్రామ సర్పంచ్ పిల్లా వసుంధర ఆదివారం అధికారులతో చర్చించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలియచేశారు. గ్రామంలో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ ఏనుగులను రెచ్చగొట్టే పనులు చేయవద్దని సూచించారు. అలాగే ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ప్రజలు రాత్రి పూట బయటకు వెళ్ళొద్దని హెచ్చరించారు. ప్రజలు ఒంటరిగా తిరిగ వద్దని, గుంపు ఉండాలని తెలిపారు.

## జగన్ అంటే నమ్మకం,చంద్రబాబు అంటే మోసం పుస్తక ఆవిష్కరణలో కేకే రాజు

**అక్కయ్యపాలెం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరుకు కూటమి చంద్రబాబు అంటే మోసం ప్రభుత్వ ఏడాది పాలనా పుస్తక ఆవిష్కరణ వైఫల్యాలపై జగన్ అంటే నమ్మకం , చంద్ర బాబు అంటే మోసం పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాలో పి.ఎ.సి సభ్యులు , రాజ్యసభ సభ్యులు గొల్లా బాబు రావు, శాసన మండలి సభ్యురాలు వరుదు. కళ్యాణి, సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు తిప్పల గుర్మూర్తి రెడ్డి , చింతలపూడి వెంకటరామయ్య , డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్, పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి , రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పెర్ల విజయచంద్ర, పార్టీ ముఖ్య నాయుకులు పి.వి.ఎస్.ఎన్ .రాజు (ఉడా రవి), రొంగాలి జగన్నాథం , గోలగని శ్రీనివాస్ , జహీర్ ఆహ్మద్ , నడింపల్లి కృష్ణంరాజు, రవి రాజు , ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు , చెన్నా జానాకి రామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్ రావు, ద్రోణం రాజు శ్రీ వత్సవ , జిల్లా కోశాధికారి కటారి అనిల్ కుమార్ రాజు, జిల్లా అనుబంధ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, బర్కత్ అలీ, పులగం కొండ రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వరరావు, దేవరకొండ



మార్కెండేయులు, కార్పొరేట్లు కరజాడ వెంకట నాగ శశికళ , బిపిఎన్ కుమార్, రాష్ట్ర జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు దొడ్డి కిరణ్ , కాళిదాస్ రెడ్డి , అల్లంపల్లి రాజ బాబు , కిరణ్ రాజు , పల్లా దుర్గారావు, డా. మంచా నాగ మల్లీశ్వరి, కొణతాల రేవతి రావు , జీలకర్ర నాగేంద్ర, పద్మ శేఖర్, నీలి రవి , బెమ్మాలం పద్మావతి , శ్రీదేవి వర్మ , శ్రీనివాస్ గౌడ్ , కొట్యడ సూర్య, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ ఆశ్రమ సంఘటన దురదృష్టకరం



**కొత్తూరు, జూన్ 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం కూర్మ గ్రామం హరేరామ హరేకృష్ణ ఆశ్రమం అనుమానస్పద అగ్ని ప్రమాదం లో కాలిపోవడం దురదృష్టకరమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు.ఆదివారం ఆయన ప్రమాద స్థలాన్ని సందర్శించారు.జనసేన ముఖ్య నేతలతో పూజా మందిరం భోజన శాల ను పరిశీలించారు.పురాతన జీవన విధానం , ప్రకృతి వ్యవసాయం వంటి పురాతన పద్ధతులు పరిచయం చేస్తున్నారని,ఇటువంటి సమయంలో సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని అన్నారు.ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చి దిద్దుకొన్న కూర్మగ్రామం అగ్నికి కి ఆహతి కావడం పై పోలీసులు లోతుగా విచారణ జరుపు తున్నారని అన్నారు.సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన్ కూర్మ గ్రామం లో యాంత్రిక విధానాలకు భిన్నంగా మట్టి ఇండ్ల లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ సమాజానికి స్ఫూర్తి నింపు తున్నారని అన్నారు.ఆయన వెంట ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పండా, కార్యదర్శులు కొండా ఉదయ్ కుమార్,గురు ప్రసాద్, షణ్ముఖ రావు,చిట్టీ భాస్కర్, హిరమండలం అధ్యక్షులు మామిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మడ్డు వలస కాలువ పనులు కు చర్యలు

### ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** జి.సిగడాం - పొందూరు మండలాల సరిహద్దులోని మడ్డువలస కాలువ పనులు తిరిగి మొదలుపెట్టే ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు అన్నారు. ప్రాజెక్టు ఫేస్-2లో సాంకేతిక అంశాలు, బడ్జెట్ లో నిధుల కేటాయింపు సమస్యల వల్ల సగం వరకు నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును తిరిగి చురుగ్గా ముందుకు తీసుకెళ్లే దిశగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆయన మధుపాం, బొట్లపేట, వాంద్రంగి ప్రాంతాల్లో రైతులతో కలిసి కాలువను పరిశీలించారు. మధుపాం పంచాయతీ వద్ద, బొట్లపేట ఆర్ అండ్ బి రోడ్డులో, వాంద్రంగిలో కల్వర్ట్‌ల నిర్మాణం పూర్తయితే దవలపేట, అబోతులపేట, వాంద్రంగి గ్రామాల్లో సుమారు 3,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులు, అధికారులు వివరించారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేలా తన వంతు బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే ఈశ్వరరావు హామీ ఇచ్చారు. రైతుల్లో ఈ పర్యటనతో కొత్త ఆశలు మొలిచినట్లు కనిపిస్తోంది.

## వి.సి పై చేసిన ఆరోపణలు ఆధారాలతో నిరూపించాలి

### రాష్ట్ర మాజీ మంత్రి అప్పలరాజు పై సవాల్ విసిరిన పలాస ఎమ్మెల్యే

### లేకుంటే గుండుకొట్టించుకొని చెప్పుతో కొట్టుకొని క్షమాపణ కోరాలి



**పలాస, జూన్ 15, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త, తన భర్త వెంకన్న చౌదరి పై చేసిన ఆరోపణలు ఆధారాలతో సహా నిరూపించాలని,లేకుంటే తన కార్యాలయం వద్దకు వచ్చి గుం డుకొట్టించుకొని చెప్పుతో కొట్టుకొని క్షమాపణలు కోరాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఘాటు వ్యాఖ్యలు సంధించారు. ఆదివారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు అప్పలరాజు ప్రశ్నలకు తాను సమాధానం చెప్పాల్సిన పనిలేదని,ఓటు వేసిన ప్రజలకు సమాధానం చెబతామని స్పష్టం చేసారు. అవినీతి పార్టీ నుంచి పుట్టుకు వచ్చిన మాజీ మంత్రి అప్పలరాజు పచ్చి అబద్ధాలు ఇంకా ఆపకపోవడం పట్ల విచారం వ్యక్తం చేసారు.తన భర్తపై చేసిన నిరాధారణ ఆరోపణలు,వ్యాఖ్యలు నీ విజ్ఞతకే విడిచిపెడుతున్నామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న మాజీ మంత్రి అప్పలరాజు నగరం నడిబొడ్డున ఉన్న రాజా లాడ్జి భవనాన్ని రూ.12 కోట్లకు ఏ విధంగా కొనుగోలు చేసారో ఆ కిటుకు ప్రజలకు చెప్పాలన్నారు.బొడ్డపాడు ఎంఐజీ లేఅవుట్ స్థలాల కొనుగోలు లో 12 శాతం ముందస్తు కమిషన్ రైతుల వద్ద కొట్టిన మాట వాస్తవమా..కాదా..! అని ప్రశ్నించారు. తమ యువనేత బడ్డ నాగరాజు ఇంటిముందు ఉన్న రోడ్డును విరగొట్టడానికి 400 మంది పోలీసులతో కాపలాకాయించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత మాజీ మంత్రికి ఉందని, ఆయనను హత్య చేయించడానికి కూడా వెనుకాడలేదని, చివరకు హంతకులకు బెయిల్ ఇచ్చి రౌడీలను పెంచి పోషిస్తున్నారని ఉదహరించారు. ఎన్నికల ముందు తనకు ఇక్కడ స్థానం లేకుండా చేయడానికి చేసిన ప్రయత్నం అంటూ లేదని, అద్దె ఇళ్లు దొరక్కుండా చేయడం వల్ల సొంతంగా ఇంటిని నిర్మించామని, తన తాత సర్దార్ గౌతు లచ్చన్నపై విష ప్రచారం చేస్తే ఆయన విగ్రహాలు రాష్ట్రమంతా ఏర్పాటు చేసుకున్నారన్నారు.హాల్ మార్కు నకిలీ మందులు అమ్మించారని, నల్లబొడ్లూరు కొండలో కంకర మొత్తం అమ్ముకున్నారని ఆరోపించారు. వీటిపై ప్రజలకు సమాధానం ఇవ్వాల్సి ఉందన్నారు. సర్దార్ గౌతు లచ్చన్నపై విష ప్రచారం చేస్తే ఆయన విగ్రహాలు రాష్ట్రమంతా ఏర్పాటు చేసుకున్నారన్నారు.వీటిపై ప్రజలకు సమాధానం ఇవ్వాల్సి ఉందన్నారు. ఏడాది పాలనలో ఎంతో అభివృద్ధి. తన ఏడాది పాలనలో ఎంతో అభివృద్ధి సాధించామని ఎమ్మెల్యే శిరీష తెలిపారు. రూ.515 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చిందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. స్టీల్ స్టాంప్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపడమే కాకుండా రూ.కోట్ల నిధులు విడుదల చేయించారని. 30 వేల కిలోమీటర్ల రహదారులను ఏడాదిలో వేసిన ఘనత తమకే దక్కిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పారిశ్రామికవాడలు ఏర్పాటు చేసి కొత్త పరిశ్రమలు స్థాపించి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. విశాఖ రైల్వేజోన్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, తల్లికివందనం ద్వారా తల్లులకు నగదు జమలు, ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, అన్న క్యాంటిన్ల ద్వారా రూ.5కే ఆహారం అందించిన ఘనత తమదే అన్నారు. తాను అధికారంలోకి రాగానే వంశధార ద్వారా సాగునీరు అందించామని, ఆఫ్షోర్ కు రూ.110 కోట్లు నిధులు విడుదల చేయించామన్నారు. కిడ్నీ పరిశోధన కేంద్రంలో డయాలసిస్ యూనిట్లు, రూ.110 కోట్లతో ఇంటింటా మంచినీటి పథకం, కాశీబుగ్గ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంనకు అనుమతులు, పూడిలంక వారధికి అనుమతులు తీసుకువచ్చామన్నారు. తాను చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని. కేవలం ప్రజల ఆదరాభిమానాలతో ఏ డాదిలోనే భారీస్థాయిలో నిధులు తీసుకువచ్చామని, మరో నాలుగేళ్లలో పలాస జిల్లాలో ఒక ప్రముఖ కేంద్రంగా మారుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే శిరీష ధీమా వ్యక్తం చేశారు.

## బోయిన గోవిందరాజులు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు




**కోటబొమ్మాళికి, జూన్ 15, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బోయిన గోవిందరాజులు మాతృ మూర్తి బోయిన ప్రేమ కుమారి ఆదివారం సాయంత్రం స్వర్గస్తులయ్యారు అని విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా అని అన్నారు. ఆయనతోపాటు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




**అక్కయ్యపాలెం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు అందజేశారు.ఈరోజు సిరిపురం గురజాడ కలక్షేత్రం లో నియోజకవర్గంలోని 24,43,45,49,50,55 వార్డులకు సంబంధించిన వడ్లమురీ దుర్గ కి 20,000/-, సంతోషి కుమారి కి 39,046/-, గంధం కోటేశ్వరరావు కి 43,584/-, టీ అప్పన్న కి 20,000/-, అప్పలనాయుడు కీ 1,80,630/-, సత్యనారాయణ కి 1,50,000/-, రాంబాబు కి 89,462/-, రాధ కుమారి కి 61,572/-, కల్యాణ్ కుమార్ కి 19,000/-, దేవిక కి 1,25,000/-, లక్ష్మీనారాయణ కి 10,000/-, కీర్తి శ్రీ కి 27,650/- లబ్ధిదారులకు అందజేశారుసుమారు 7,85,944 లక్షల రూపాయల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యం పాలైన హాస్పిటలకు సంబంధించిన ఒరిజినల్ బిల్స్ పెట్టాలని కోరారు. ఇందులో భాగంగా చిలుకూరి పేట ఎమ్మెల్యే మాజీ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్,శ్యామల దీపికా ,జిల్లా అధ్యక్షులు పరసురమ రాజు , నజీర్ ,జనసేన ఇంచార్జ్ ఉష కిరణ్ గారు, టిడిపి శ్రీనివాస్, కార్పొరేటర్ లు, బిజెపి టిడిపి ,జనసేన పార్టీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ని కలిసిన గంగా మహేష్



**అక్కయ్యపాలెం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లి పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేటి గంగా మహేష్ టెలికమ్యూనికేషన్ అడ్వైజర్ కమిటీ మెంబర్ మాజీ విశాఖ ఉత్తర్ నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్.